
ఆదివారం 2, మార్చి 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



స్క్రిప్ట్ ఎవరిదైనా అనుభవించేది పోసానే!

9

## మే నుంచి తల్లికి వందనం!

బడుగుల ఆనందమే బాబు ఆనందం

- బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్ద పీట
- గత ఐదేళ్లలో జనం మొహంలో చిరునవ్వే లేదు
- గత పాలకులు అడవి పందుల్లా దోచుకుతిన్నారు
- నిరుపేదరహిత సమాజావిష్కరణకు కూటమి అడుగులు
- ఉగాది నుంచి పీ-4కు శ్రీకారం చుడుతున్నాం..
- జూన్ నాటికి డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ
- చిత్తూరులో సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన
- చిత్తూరు జిల్లా జిడి నెల్లూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ
- 2వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు హామీ

2





స్టాల్స్‌ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యతనిచ్చాం. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన సాగుతోంది. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఏ ఒక్కరి ముఖాల్లోనూ చిరునవ్వు కనిపించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే -ప్రజల ముఖాల్లో చిర్నవ్వులు చూస్తున్నా. ఈ ఆనందం శాశ్వతం చేయడానికే -రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఒక్కో అడుగు ముందుకేస్తున్నాం.


*-జిడి నెల్లూరులో పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి చంద్రబాబు*



అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేస్తున్న సీఎం చంద్రబాబు

## ‘ఆశా’లు చిగురించేలా..!

- వరాలు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- గ్రాట్యుటీ చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్..
- ఒక్కొక్కరికీ రూ.1.5 లక్షల చొప్పున లబ్ది
- 180 రోజుల ప్రసూతి సెలవుకూ జీతం చెల్లింపు
- పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు
- అమలుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్



4



## వలసల్లేని సీమ మా లక్ష్యం

- విద్య, ఐటీ మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న మంత్రి
- మంత్రి లోకేష్‌ని సత్కరించిన మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు

7



## పసుపు సైన్యమే నా గుండెధైర్యం

- పాలనలోపడి కార్యకర్తలను కలవలేకపోయా
- ఇప్పుడు మీతో సమావేశం సంతోషాన్నిస్తోంది..
- ప్రతి పర్యటనలో ఇదొక బాధ్యతగా పెట్టుకుంటా
- ఏ ఓటమైనా పాలనాలోపంతో కాదు, శ్రేణుల అసంతృప్తివల్లే
- వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలుపోసినట్లే...
- ఈ విషయం నేతలు, కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి
- వైనాట్ 175, వైనాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడేమయ్యారు?
- 30ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరులో విజయం కార్యకర్తల కృషి
- ఇక ఈ ప్రాంతం.. తెదేపా కంచుకోటగా మారుస్తా
- జీడీ నెల్లూరు కార్యకర్తలతో చంద్రబాబు విస్తృత సమావేశం
- ప్రతిభ కనబర్చిన శ్రేణులకు ప్రత్యేక ప్రశంసలు
- నేతల పనితీరుపై కార్యకర్తల భేటీలో ఓపెన్ డిబేట్

3



8

## ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

*నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో ముస్లింలు చేసే ప్రార్థనలు ఫలించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.*

## ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్

- ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించండి
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌పై 3న శాసనసభ్యులతో వర్క్‌షాప్
- పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు
- అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులు వేగవంతం
- విద్యాశాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

8

చైతన్యరథం

# మే నుంచి తల్లికి వందనం!

- బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్ద పీట
- గత ఐదేళ్లలో జనం మొహంలో చిరునవ్వే లేదు
- గత పాలకులు అడవి పందుల్లా దోచుకుతిన్నారు
- నిరుపేదరహిత సమాజావిష్కరణకు కూటమి అడుగులు
- ఉగాది నుంచి పీ-4కు శ్రీకారం చుడుతున్నాం..
- జూన్ నాటికి డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ
- చిత్తూరులో సీఎం చంద్రబాబు నాయుడి ప్రకటన
- చిత్తూరు జిల్లా జిడి నెల్లూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ
- 2వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు హామీ




చిత్తూరు (చైతన్య రథం): బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన సాగుతోందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి ముఖాల్లో చిరునవ్వు లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. చిత్తూరు జిల్లా జిడి నెల్లూరులో పింఛన్ల పంపిణీలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. బీసీ కాలనీలో గీత కార్మికుడు వాసు,ఎస్సీ కాలనీలో వసంతమ్మ ఇంటికివెళ్లి స్వయంగా పెన్షన్ అందజేశారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గతపాలకులు రాష్ట్రాన్ని అడవిపందుల్లా దోచుకుతిన్నారని, రూ.10లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు చిత్తశుద్ధితో ప్రతినిమిషం పని చేయడంతోపాటు నేతలను, అధికార యంత్రాంగాన్ని అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం 9నెలల్లో రూ.6 లక్షల 50వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని, తద్వారా 5 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## పింఛన్ల పంపిణీతో పేదల కళ్లలో ఆనందం

మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షలమందికి ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమేనని చంద్రబాబు వివరించారు. 'గత ప్రభుత్వంలో ముక్కీ మూలిగీ పింఛన్లిచ్చారు.రూ.200 పింఛనును రూ.2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలిచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 10 గంటలకే 80 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.

## సూపర్ సిక్స్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

పేదల జీవితాల్లో వెలుగు రావాలి. వారు ఆనందంగా ఉంటే చూడాలన్నదే నా కోరిక. గత ప్రభుత్వ పాలన చూశాం. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. అడవి పందుల్లా తిన్నంత తిని నాశనంచేసి పోయారు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన నాకే ఏమీ అర్థం కాలేదు. ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.24 వేల కోట్ల బకాయిలు తీర్చాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా 9 నెలల్లోనే 12.92శాతం వృద్ధిరేటు సాధించాం.బడుగు, బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా రూ.3 లక్షల కోట్లతో బడ్జెట్ తెచ్చాం. ఈ ఏడాది జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తి చేసి పోస్టింగులు ఇస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు జమచేస్తాం. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20వేలు ఇస్తాం. మత్సకారులకు రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తాము. రూ.5కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని చంద్రబాబు గుర్తు చేశారు.

## పీ4తో పేదరిక నిర్మూలన

పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఈనెల 30 ఉగాదినుంచి పీ-4కు శ్రీకారం చుట్టబోతోన్నాం. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని విధానాన్ని అమలు చేస్తాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10శాతం మంది... అట్టడుగున ఉన్న 20శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా పేదలకు ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. వైసీపీ తప్పుడు విధానాలతో రాష్ట్రాన్ని దోచుకుతింటే ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి ఒక్క రూపాయి పేదలకు ఖర్చు చేస్తోంది. నేను చెత్త నుంచి సంపద తయారుచేస్తే గత పాలకులు చెత్త మీద పన్ను వేశారే కానీ ఇంటి ముందు చెత్త తీయలేదు. గత ఐదేళ్లలో ఒక్క గ్రామంలోనూ సిమెంటు రోడ్డు వేయలేదు. గోకులాలూ నేను కట్టించినవే. 9 నెలల్లో 20 వేల కిలోమీటర్లు రోడ్ల మరమ్మతులు చేసి గుంతలు పూడ్చాం. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాం. ప్రజలు మెచ్చేలా మెరుగైన పాలన అందిస్తాం.



## పట్టాలెక్కిన అమరావతి పనులు

అమరావతి పనులు పట్టాలెక్కాయి. పోలవరం పనులువేగంగా జరుగుతున్నాయి.ప్రతిఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి. ప్రజలందరూ తమ ఇళ్లపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేస్తే విద్యుత్ బిల్లుల భారం ఉండదు. ప్రతి ఇల్లూ నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ రావాలి. పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారాయి. మధ్య తరగతి ప్రజలకు రూ.2 లక్షల 50 వేలు వైద్య బీమా సౌకర్యం కల్పిస్తాం. పేదలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులకు సాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, మంచినీటి కుళాయి, మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. డ్వాక్రా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగుపరుస్తాం. చిత్తూరు జిల్లాలో సాగు, తాగు, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.జిల్లాలో హార్టికల్చర్, డెయిరీ పెరిగింది. మామిడి ఆధార పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తాం. కేంద్ర నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించిన వారి విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రజలను నేను కోరేది ఒక్కటే. ఏ పార్టీవల్ల లాభమో ప్రజలు ఆలోచించాలి. కులం, మతం, ప్రాంతాల వారీగా విభజించే వారితో రాష్ట్రానికి చేటు తప్పించి ఉపయోగం లేదని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.





# పసుపు సైన్యమే నా గుండెధైర్యం

- పాలనలోపడి కార్యకర్తలను కలవలేకపోయా
- ఇప్పుడు మీతో సమావేశం సంతోషాన్నిస్తోంది..
- ప్రతి పర్యటనలో ఇదొక బాధ్యతగా పెట్టుకుంటా
- ఏ ఓటమైనా పాలనాలోపంతో కాదు, శ్రేణుల అసంతృప్తివల్లే
- వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలుపోసినట్లే...
- ఈ విషయం నేతలు, కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి
- వైనాట్ 175, వైనాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడేమయ్యారు?
- 30ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరులో విజయం కార్యకర్తల కృషి
- ఇక ఈ ప్రాంతం.. తెదేపా కంచుకోటగా మారుస్తా
- జీడీ నెల్లూరు కార్యకర్తలతో చంద్రబాబు విస్తృత సమావేశం
- ప్రతిభ కనబర్చిన శ్రేణులకు ప్రత్యేక ప్రశంసలు
- నేతల పనితీరుపై కార్యకర్తల భేటీలో ఓపెన్ డిబేట్



జీడీ నెల్లూరు (చైతన్య రథం): 'కార్యకర్తలను చూస్తే నాకు కొండంత ధైర్యం వస్తుంది. ఎనిమిది నెలలుగా పరిపాలనలో నిమగ్నమయ్యాను. అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయాను. మళ్లీ కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉంది. 30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా. ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురితప్పాం తప్ప జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వైనాట్ 175, వైనాట్ కుప్పం అన్నవాళ్లు ఏమయ్యారు.? మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకునివుంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటినుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈసారి మనం పగడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలేదుగానీ, వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జీడీ నెల్లూరులో పేదల సేవలో కార్యక్రమం అనంతరం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో శనివారం సమావేశమయ్యారు.

## 2004, 2019లో కార్యకర్తల అసంతృప్తివల్లే ఓటమి

'దేశంలో ఎక్కడా ఇలాంటి విజయం రాలేదు. దీనికి కారణం ఐదేళ్లపాటు ప్రజలు, కార్యకర్తలు నరకం చూడటం. శనివారం వస్తే ఎక్కడ ప్రొక్లెయిన్ వస్తుందో, ఏ నాయకుడు అరెస్టవుతారో తెలియలేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని యంత్రాంగం టీడీపీకి ఉంది. దీనికి నేను చాలా గర్వపడుతున్నా. నేను రుణపడి ఉన్నానంటే అది పార్టీ కార్యకర్తలకే. అందుకే మీ రుణం తీర్చుకుంటానని చెప్తున్నా. ఇందుకు మీ సహకారం కూడా అవసరం. 2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నా. రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి పదేళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు. 2014-2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు... కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే.మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తితో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను' అని చంద్రబాబు అన్నారు.

## నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు

'మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈసారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. పొలిటికల్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. పంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో కమిటీ, అనుబంధ కమిటీలున్నాయి. ఎన్నికల్లో గెలవడానికి కొత్తగా క్లస్టర్, యూనిట్, బూత్‌స్థాయిలను తీసుకొచ్చాం.సోషల్ రీ ఇంజనీరింగ్ వల్ల ఘన విజయం సాధించాం. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. టీడీపీకి ప్రత్యేకమైన ఓటు బ్యాంక్ ఉంది. పార్టీలో ఉండే సీనియారిటీని కూడా అందరూ గుర్తుంచుకోవాలి. పార్టీ కోసం ఎప్పటినుంచో పనిచేసి ఆస్తులను పోగొట్టుకున్నవాళ్లు ఉన్నారు. పార్టీకి మరింత యువత బలం కావాలి. మొన్నటి ఎన్నికల్లో ఎక్కువ మంది యువతకు ప్రాధాన్యతనిచ్చాం. 120 మంది ఓటర్ల కోసం కొత్తగా తీసుకొచ్చిన కుటుంబ సాధికార సారథిగా నేను కూడా ఉంటాను. పదవుల నియామకాల్లో పార్టీకి సేవ చేసిన వారికే ప్రాధాన్యముంటుంది. ప్రజలు, కార్యకర్తల ఎంపిక మేరకే ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపికచేశాను. ప్రతి 6నెలలకు ఒకసారి కూడా ఎమ్మెల్యే,ఎంపీ గురించి మీనుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్నాను. ప్రభుత్వంలో ఉన్న మనం ప్రజల కోసం ఏంచేస్తున్నామో చెప్పడానికి కూడా సోషల్ మీడియా ఒక ఆయుధం... ప్రజలకు సమాచారం త్వరగా చేరవేయడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి' అని చంద్రబాబు సూచించారు.

## ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్యకర్తల సమస్యలు తీర్చాలి

ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలతో అనుసంధానం కావడంతోపాటు కేడర్‌కు అందుబాటులో ఉండాలి. సమస్యలు పరిష్కరించాలి. జనసేన, బీజేపీలతో సమన్వయంతో ముందుకెళ్లాలి. నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకారం చేసే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయం నేతలకు నేరుగా, గట్టిగా చెప్తున్నా. వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్టే. శ్రేణులు కూడా ఒక్కొక్కరు ఒకరి ఇష్టం ప్రకారం కాకుండా నాయకత్వం కింద పనిచేయాలి. నా దృష్టిలో మాటలు చెప్పే వారు కాదు... ఓట్లు సంపాదించేవారే అసలైన విజేతలు. నన్ను పొడిగితే మీకు వచ్చేదేమీ ఉండదు. మీరు మంచిపనులు చేస్తే మన ప్రభుత్వం వస్తుంది. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు వన్‌టైంగా చూసుకోవద్దు. మీరు రాజకీయాల్లో ఉన్నన్నాళ్లు ప్రజాప్రతినిధులుగా ఉండాలి. నాకు ఎన్నిపనులున్నా ఎక్కడికెళ్లినా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా. మీకు నేను గౌరవం ఇవ్వడమే కాదు... అవసరమైతే కొరడా తీసుకుంటాను. మారకపోతే వేటు తప్పదు. అది కూడా త్వరలో చేసి చూపిస్తాను. మీతో 45 సంవత్సరాలు అనుబంధముంది. అది శాశ్వతంగా ఉండాలి. మొన్నటి ఎన్నికల్లో నా మిత్రులను కూడా పక్కనబెట్టా. అవసరమైతే మీతో కలిసి టీ తాగుతా, భోజనం చేస్తానని చెప్పాగానీ పార్టీని త్యాగం చేయనని స్పష్టంగా చెప్పా' అని చంద్రబాబు పార్టీ నేతలు, శ్రేణులను దిశానిర్దేశం చేశారు.





చైతన్యరథం

# 'ఆశా'లు చిగురించేలా..!

## వరాలు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్య రథం): ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపి కబురు అందించారు. ఎప్పటినుంచో కోరుతున్న ప్రయోజనాల అమలుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మధ్య వారధులుగా నిలిచిన ఆశాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పచ్చజెండా ఊపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే 37,017 మందికి, పట్టణ ప్రాంతంలో పనిచేసే 5,735 మంది ఆశా వర్కర్లకు లబ్ధి చేకూరనుంది. ఆరోగ్యశాఖపై జరిగిన సమీక్షలో సీఎం చంద్రబాబు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం ఆమోదముద్ర వేశారు. గ్రాట్యుటీ చెల్లింపు ఏవిధంగా ఉండాలనే దానిపై వివిధ రాష్ట్రాల్లోని ఆశా వర్కర్లకు అందజేస్తున్న వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, తదితరాలను పరిశీలించాలని అధికారులనుఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయంపట్ల వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం తీసుకున్నది చారిత్రాత్మక నిర్ణయమనీ, వైద్య ఆరోగ్య రంగంపై ఆయనకున్న చిత్తశుద్ధికిది నిదర్శనమనీ మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు

### గ్రాట్యుటీ అమలుతో భారీ లబ్ధి

ఆశా వర్కర్లకు గ్రాట్యుటీని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. 30ఏళ్ల పాటు సేవల్లో ఉన్న ప్రతి ఆశా కార్యకర్తకూ గ్రాట్యూటీ కింద రూ.1.5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది.

గ్రాట్యుటీ అమలు చేయాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు వారి డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని అమలుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విధంగా గ్రాట్యూటీ చెల్లింపు మరే రాష్ట్రం,కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా అమల్లో లేదు.

- గ్రాట్యుటీ చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్..
- ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల చొప్పున లబ్ధి
- 180 రోజుల ప్రసూతి సెలవుకూ జీతం చెల్లింపు
- పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు
- ఆరోగ్య శాఖ సమీక్షలో కీలక నిర్ణయాలు
- అమలుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- 42,752 మంది ఆశా వర్కర్లకు భారీ బెనిఫిట్
- సీఎం నిర్ణయంపట్ల వైద్య మంత్రి సత్యకుమార్ హర్షం



### 180 రోజుల ప్రసూతి సెలవులూ పనిదినాలే

ఆశా వర్కర్లకు గతంలో ప్రసూతి సెలవుల సమయంలో వేతన చెల్లింపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు రెండు కాన్పులకు సంబంధించి సుమారు 180 రోజుల ప్రసూతి సెలవులను పని దినాలుగా పరిగణలోకి తీసుకుని వేతనం చెల్లింపునకు సీఎం అంగీకరించారు. అంటే ఈ నిర్ణయం ద్వారా 6 నెలల పాటు ప్రసూతి సెలవుల్లో ఉన్నప్పటికీ ఈ జీతం అందుతుంది. ప్రసూతి సెలవులు పొందిన వారు రూ.60 వేల మేర ప్రయోజనం పొందుతారు.

### అత్యధిక జీతం ఇస్తున్న ఏకైక రాష్ట్రం

2019కి ముందు కూడా ఆశా వర్కర్లను చంద్రబాబు ఆదుకున్నారు. 2018లో పనిరీత్యా వారికి అవసరమైన స్మార్ట్ ఫోన్‌లను అందించడం, ఏఎన్ఎమ్‌ల నియామకంలో అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగ విరమణ వయసును 60ఏళ్లకు పెంచడం వంటి ప్రయోజనాలను కల్పించారు. ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య పెన్షన్‌కు కూడా అర్హత కల్పించారు. ఈతరహా సేవలు అందిస్తూ ఐదురకాల కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారికి ఉత్తరప్రదేశ్‌లో రూ.750, హిమాచల్‌ప్రదేశ్‌లో రూ.2,000, రాజస్థాన్‌లో రూ.2,700, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలో రూ.3,000, హర్యానా, కర్ణాటకలో రూ.4,000, కేరళలో రూ.5,000, సిక్కింలో రూ.6,000, తెలంగాణలో రూ.7,500 చొప్పున నెలవారీ వేతనం అందిస్తున్నాయి. ఆశాలకు ఏపీ ప్రభుత్వం నెలకు రూ.10,000 చొప్పున జీతం చెల్లిస్తోంది. ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే అత్యధికం.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్
- రెండేళ్లలో వెలిగొండ పూర్తి చేసి నీళ్లిస్తాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



ఒంగోలు(చైతన్యరథం): పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుం దని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పేదల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం గార్లపేట గ్రామంలో శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు. గార్లపేట టలో సిమెంటు రోడ్లు కావాలని ప్రజలు కోరారని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ రోడ్డును మంజూరు చేసి త్వరగా నిర్మించామని మంత్రి చెప్పారు. సిమెంట్ రోడ్డు తోపాటు గ్రామంలో అవసరమైన విద్యుత్ సౌకర్యాన్ని కూడా కల్పించి శివరాత్రి రోజున నిజమైన పండుగ నింపామని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యకు మూడేళ్లలో శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. కమ్యూనిటీ హాలు త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కోసం అర్హులకు పశువులను కూడా ఇప్పిస్తామన్నారు. అర్హులైన పశుపోషకులకు గోకులం షెడ్లు ఇస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో బీపీటీ బియ్యంతో విద్యార్థులకు భోజనం పెడతామన్నారు. స్థానికంగా ఉన్న చిన్నారుల కోసం మినీ అంగన్వాడీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాలకు విద్యార్థులు వెళ్లి వచ్చేందుకు ఎలక్ట్రిక్ ఆటోను కూడా సమకూర్చుస్తామని తెలిపారు.

మహిళలందరినీ స్వయం సహాయక సంఘాల గ్రూపులలో చేర్పించాలని డీఆర్‌డీఏ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని గ్రామంలో ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు తలమానికమైన వెలిగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి నీళ్ళు ఇస్తామని ప్రకటించారు.

## ప్రతిపక్ష నేత హోదా డిమాండ్ హాస్యాస్పదం

- ఆ సాకుతో సభకు రాకుండా తప్పించుకుంటున్నారు
- జగన్ తీరుపై మంత్రి దుర్గేష్ విమర్శ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో చట్టసభలు అత్యున్నత వేదికలు అని, ప్రజా సమస్యలపై చర్చించి, సరైన పరిష్కారం కనుగొనేందుకు వాటిని వినియోగించాలని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తగిన సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకున్నా ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తున్న వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డిని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా విమర్శించారు. శనివారం రాజమహేంద్రవరంలోని తన జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ వైసీపీ బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సంఖ్యా బలం తక్కువ ఉందని తెలిసి కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా డిమాండ్ చేయడం హాస్యాస్పదం అన్నారు. గతంలో ఇదే జగన్ మోహన్ రెడ్డి 5 సీట్లు లాక్కుంటే టీడీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు అని విమర్శించిన మాటలను గుర్తుచేశారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసే విధానాన్ని జగన్ అవలంభిస్తున్నారని మంత్రి దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఖ్యా బలం లేకపోతే ప్రతిపక్ష హోదా రాదని తెలిసినప్పటికీ శాసనసభకు రాకూడదన్న ఉద్దేశంతో ప్రతిపక్ష హోదాను సాకుగా చూపించి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని ఉంటే, గళమెత్తి ప్రశ్నించాలని ఉంటే సభకు రావాలని సూచించారు. శాసనసభ్యుడిగా చట్టసభల్లో మాట్లాడితే రికార్డ్ అవుతుందని తద్వారా ఏదైనా చర్యలు తీసుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. ప్రజల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచన ఉంటే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై గళమెత్తి మాట్లాడి పరిష్కరించడం బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేత పని అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హితవు పలికారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాను, ఛాంబర్ ఇస్తేనే అసెంబ్లీకి వస్తాను, వెనకాల గన్ మెన్ లు ఉంటే అసెంబ్లీకి వస్తాను అనడం సరికాదని మంత్రి దుర్గేష్ అన్నారు.

## తెలుగుభాషకు ప్రత్యేకంగా నిధులు హర్షణీయం

రాష్ట్ర బడ్జెట్‌లో తెలుగు భాషా అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కేవలం ఇంగ్లీష్ మీడియం మాత్రమే ఉండాలని గత ప్రభుత్వం తెలుగు భాషను నాశనం చేసిందన్నారు. దానికి భిన్నంగా తెలుగు భాషను పాఠశాల, కళాశాల విద్యలో భాగంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తెలుగు భాషా వికాసం కోసం నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.


# జీడీ నెల్లూరు అభివృద్ధి పూచీ నాదీ

## నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు హామీ - విజయవంతంగా ముగిసిన సీఎం పర్యటన

జీడీ నెల్లూరు (చైతన్య రథం): చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం పర్యటించారు. జీడీ నెల్లూరులో సీఎం స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులను పలకరించి పలువురితో సెల్ఫీలు దిగారు. దీనిలో భాగంగా ఓ మహిళకు పింఛను అందించిన సీఎం.. ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు రూ.2 లక్షల చొప్పున ఎఫ్‌ఎ చేయాలని, వారిని సంక్షేమ పాఠశాలలో చదివించాలని అధికారులను ఆదేశించారు. సదరు మహిళ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు చెప్పారు.



తొలుత జీడీ నెల్లూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు జీడీ నెల్లూరు మండల కేంద్రం రామానాయుడుపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సీఎం చంద్రబాబు శనివారం మధ్యాహ్నం 12.30కు చేరుకున్నారు. అక్కడినుంచి బీసీ కాలనీలోని కల్లుగీత కార్మికుడు వాసుకు పెన్షన్ అందించారు. వాసు కుటుంబ సమస్యలు విన్న చంద్రబాబు –ఆయన మనవరాళ్లను సంక్షేమ పాఠశాలలో చదివించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇద్దరు బాలికలకు రూ.2 లక్షల చొప్పున ఎఫ్‌ఎ చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్‌ను ఆదేశించారు. అలాగే మిషన్ వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.4వేలు చొప్పున ఇద్దరికీ రూ.8 వేలు (18 ఏళ్లు నిండేవరకు బ్యాంకు ఖాతాలకు జమయ్యేలా) ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఇక, కుటుంబ జీవనోపాధి నిమిత్తం ఆవుల పెంపకానికి ఆర్థిక సాయం చేయాలన్న లబ్దిదారుడి భార్య విజ్ఞప్తికి స్పందించిన సీఎం.. తగురీతిన సాయం చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్, ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, కె మురళీమోహన్, సెర్ప్ సీఈఓ కరుణ తదితరులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు. అక్కడినుంచి హరిజనవాడకు చేరుకున్న సీఎం చంద్రబాబు... అక్కడ లబ్దిదారు వసంతమ్మకు పెన్షన్ అందించారు. అక్కడినుంచి ప్రజావేదికకు హాజరైన చంద్రబాబు ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అనంతరం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధి పనుల నిర్మాణంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.30.5 కోట్లతో చేపట్టనున్న పనులకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను చంద్రబాబు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.




జిల్లా నీటి యజమాన్య సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌లో హార్టికల్చర్ ప్లాంటేషన్ ఫారం పాండ్, స్త్రీనిధి జీవనోపాధి, లక్ పతి దిది (లక్షాధికారి), ఉన్నతి (ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్) వడ్డీ లేని రుణం, బ్యాంకు లింకేజీ– లబ్ధిదారు, బహుళ వ్యాపారవేత్త, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాలను, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇండ్ల పురోగతికి సంబంధించి వివరాలను సందర్శించారు. అలాగే, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, పట్టు పరిశ్రమల శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో.. రాష్ట్రీయ గోకుల్ మిషన్, సేద్యంలో డ్రోన్‌ల వినియోగం, అధిక ప్రోటీన్ విలువలున్న వరి రకాలు, స్కిల్ ఆఫ్ డిజిటల్ ట్రైనింగ్‌లను పరిశీలించారు.

అనంతరం గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ప్రోడక్ట్ పర్ఫెక్షన్ స్టాల్, స్కిల్లింగ్ –ఎంప్లాయిమెంట్, పాపులేషన్ మేనేజ్మెంట్ –హెచ్ఆర్‌డి స్టాల్, వాటర్ సెక్యూరిటీ, స్వచ్ఛ ఆంధ్ర, కాస్ట్ ఆఫ్ట్ మిషన్ తదితర స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. ప్రభుత్వ విప్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే వీఎం థామస్ నిధులతో సమకూర్చిన ఎనిమిది ఆటోలను సీఎం చేతులమీదుగా లబ్దిదారులకు అందచేశారు. అక్కడినుంచి ప్రజావేదిక కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు –గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని ప్రజానీకానికి హామీ ఇచ్చారు. ప్రజా వేదిక కార్యక్రమం అనంతరం రోడ్డు మార్గాన రామానాయుడుపల్లికి చేరుకున్న సీఎం.. అక్కడ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తల సమావేశం అనంతరం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. అక్కడి నుంచి ఉండవల్లికి బయలుదేరారు. రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున వీడ్కోలు పలికారు.











Thank You CM Sir


SRI LAKSHMI VENKATESWARA
KAIVALYA






SERICULTURE









# వలసలు లేని సీమ అదే మా లక్ష్యం

- మంత్రి లోకేష్





కర్నూలు (చైతన్యరథం): రాయలసీమ నుంచి వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో శనివారం మంత్రి పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 6వ తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర రోజును పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ రాఘవేంద్రస్వామి. స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలి. ఇందుకోసం అహర్నిశలు కృషిచేస్తాం. రాయలసీమ నుంచి వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం. వర్షాలు బాగా కురవాలని కోరుకుంటున్నాను. ప్రజలు, దేవుని ఆశీస్సులు మాకు ఉండాలని అన్నారు. పట్టాభిషేక మహెూత్సవం అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల వారు మంత్రి లోకేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు.

- **మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న మంత్రి**
- **గురువైభవోత్సవాలు, పాదుకా పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొన్న మంత్రి**
- **మంత్రి లోకేష్‌ని సత్కరించిన మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు**



## రథోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్

పట్టాభిషేక మహెూత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.మంగళవాయిద్యాలు, అశేష భక్త జనసందోహం మధ్య రథాన్ని లాగారు. శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు మంత్రాలయం స్కూల్ గ్రౌండ్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.







చైతన్యరథం

# ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్

- ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించండి
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌పై 3న శాసనసభ్యులతో వర్క్ షాప్
- పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు
- అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులు వేగవంతం
- విద్యాశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించాల్సిందిగా అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాలవిద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో మంత్రి లోకేష్ శనివారం చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఏపీ మోడల్ ఎడ్యుకేషన్, జిఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈనెల 3వ తేదీన శాసనసభ్యులతో ఉండవల్లి నివాసంలో వర్క్ షాపు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల, తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీ మేరకు పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుకు విధివిధానాలు రూపొందించాల్సిందిగా ఆదేశించారు. అపార్ ఐడీ ద్వారా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయాలని సూచించారు. యాక్టివ్ లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై దృష్టి సారించాలని కోరారు. అమరావతిలో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు పనులను వేగవంతం చేయాలన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చి, ఎంప్లాయ్‌మెంట్, ఎంటర్ ప్రైజింగ్‌పై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చెయ్యాలి అనుకుంటున్న పరిశ్రమల క్లస్టర్లకు అవసరమైన నైపుణ్యం గల యువతను సిద్ధం చేసే బాధ్యత స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీసుకోవాలని అన్నారు. పాఠశాల విద్య నుంచి ఇంటర్, డిగ్రీవరకు చేరని డ్రాపవుట్స్‌ను కనీస స్థాయికి తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసి)లను బలోపేతం చేసి, వారిని భాగస్వామ్యులను చేయాలి, సోషల్ గ్రూప్స్, ప్రాంతాల వారీగా చర్యలు తీసుకోవాలన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాల కారణంగా పాఠశాల విద్యలో నెలకొన్న డొల్లతనాన్ని ఇటీవల అసర్ నివేదిక బహిర్గతం చేసింది, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీపై దృష్టిపెట్టాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను కూడా సమీక్షించాలని అన్నారు.

గ్రామస్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు స్పోర్ట్స్ లీగ్స్ నిర్వహించి క్రీడలను ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. కేవలం విద్యా సంబంధ అంశాలపైనేగాక కో కరిక్యులర్ యాక్టివిటీస్‌పై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని సాధించేందుకు కళాశాలల వారీగా ఎప్పటికప్పుడు ప్లేస్ మెంట్స్‌ను ట్రాక్ చేస్తూ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, కెపిఎంజి ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపండి
## ఇంటర్ విద్యార్థులకు సీఎం పిలుపు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారంనుంచి 17వ తేదీ వరకూ పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారంతా ఉత్తమ ప్రతిభ కనబరచాలని చంద్రబాబు ఆకాక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సజావుగా రాయాలని మంత్రి లోకేశ్ కోరారు. వేసవి దృష్ట్యా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యామంత్రి లోకేష్ విద్యార్థులకు ఎక్స్ పోస్టులో సూచించారు.

## ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో ముస్లింలు చేసే ప్రార్థనలు ఫలించాలని ఆకాంక్షించారు. అల్లా దయతో అందరికీ మంచి జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరుకున్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): నెల వంక కనిపించి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావటంతో ముస్లిం సోదరులకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

# పారదర్శకంగా టీచర్ల బదిలీలు

- ఆన్‌లైన్‌లో అందుబాటులో బదిలీల నియంత్రణ ముసాయిదా చట్టం
- ఉపాధ్యాయులు.. సూచనలు, సలహాలు తెలియజేయాలి
- ఈ నెల 7 సాయంత్రం వరకు గడువు
- మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి

అమరావతి (చైతన్యరథం): ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా, వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్ట్-2025 తీసుకొస్తున్నామన్నారు. ఈమేరకు ముసాయిదా చట్టం సిద్ధమయిందని, దానిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచామని, ఉపాధ్యాయు లందరూ దానిని అధ్యయనం చేసి వారి అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని మంత్రి లోకేష్ కోరారు. పారదర్శకమైన, న్యాయమైన బదిలీ ప్రక్రియకు కట్టుబడి ఉన్న తమ నిబద్ధతకు అనుగుణంగా కొత్త ముసాయిదాచట్టంపై ఉపాధ్యాయుల విలువైన అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, అదే సమయంలో మన విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేలా 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలుకు తాము కట్టుబడి ఉన్నామనేందుకు ఇది నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులందరూ cse.ap.gov.in/documents/DRAF లింక్‌లోకి వెళ్లి.. చట్టం ముసాయిదా పత్రాన్ని అధ్యయనం చేసి వారి సూచనలు, అభిప్రాయాలను ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు draft.aptta2025@gmail.comకి పంపించాలని మంత్రి లోకేష్ కోరారు. ఉపాధ్యాయుల సూచనలు తమకు ముఖ్యమన్నారు. అందరం కలిసి ఉపాధ్యాయులు,విద్యార్థులకు ప్రయోజనకరమైన విద్యా విధానాన్ని రూపొందిద్దామని ఎక్స్ వేదికగా శనివారం మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## పరీక్షల్లో అదరగొట్టాలి

**ఇంటర్ విద్యార్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభా కాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. అలాగని అనవసర ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. ఇన్నాళ్ల సన్నద్ధత, ఆత్మవిశ్వాసం గెలుపు దిశగా నడిపిస్తాయన్నారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు లోకేష్. పరీక్షల్లో అదరగొట్టాలన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపించాలని, తప్పక విజయం దక్కుతుందని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## సాత్విక్ తండ్రి మరణంపై
## సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): ఆసియా క్రీడల ఛాంపియన్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి తండ్రి ఆర్ కాశీ విశ్వనాథం మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. 65 ఏళ్ల కాశీ విశ్వనాథం గుండెపోటుతో ఇటీవల మరణించారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కాశీ విశ్వనాథం ఎంతోమంది యువ క్రీడాకారులను తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. సాత్విక్ సాయిరాజ్ త్వరలో ప్రతిష్టాత్మక ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు అందుకునే వేళ కాశీ విశ్వనాథ్ లేకపోవడం బాధాకరమన్నారు. సాత్విక్ సాయిరాజ్‌కు ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి వ్యక్తం చేశారు.

## టీడీపీ నేత పోతుగంటి వీరయ్య మృతి బాధాకరం

**- మంత్రి లోకేష్ విచారం**

**- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ**



అమరావతి (చైతన్యరథం): టీడీపీ నేత, ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు, కడప జిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు పోతుగంటి పీరయ్య మృతిపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి చెందారన్న వార్త తనను ఆవేదనకు గురిచేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్నివిధాల అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# స్క్రిప్ట్ ఎవరిదైనా అనుభవించేది పోసానే

- హెూంమంత్రి అనిత స్పష్టీకరణ
- తప్పు చేసిన ఎవరినీ ఒదిలేది లేదు
- రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాల ఏర్పాటు
- ప్రతి పోలీస్‌స్టేషన్‌కు అందుబాటులో రెండు డ్రోన్లు
- ఎస్ఐల పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాల్గొన్న హెూం మంత్రి



అనంతపురం (చైతన్యరథం): తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఏపీ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అనంతపురంలో శనివారం జరిగిన ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌కు మంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరేడ్ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి గతంలో అత్యంత దారుణంగా మాట్లాడినందుకే కేసులు నమోదు అయ్యాయన్నారు. రాష్ట్రంలో పోసాని మాటలను సమర్థించే వాళ్ళు ఒక్కరైనా ఉన్నారా? అంతర్యుద్ధం గురించి మాట్లాడే గోరంట్ల మాధవ్.. తమ పార్టీలో జరుగుతున్న అంతర్యుద్ధం గురించి ముందు ఆలోచించాలి. ఇప్పటికైనా నోటిని అదుపులో పెట్టుకోవాలని గోరంట్ల మాధవ్‌ను హెచ్చరిస్తున్నా. నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటే కుదరదు. ఇక్కడ ఉన్నది వైసీపీ ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వం. ఏది పడితే అది మాట్లాడటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించే లేదు. రెడ్ బుక్ ప్రకారం మేం ముందుకెళ్తే వైసీపీ నేతలెవరూ రోడ్లపై తిరగలేరు. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయి. కక్షపూరిత రాజకీయాలు చేయడం లేదు. అలా అని తప్పు చేసిన వాళ్లని ఉపేక్షించేది లేదు. చేసిన తప్పులకు శిక్ష నుంచి ఎవరూ తప్పించుకోలేరు. పోసానికి స్క్రిప్ట్ ఎవరిచ్చినా.... అనుభవించేది ఆయనే అని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పోలీసులకు రూ.900 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లింది. కూటమి అధికారంలోకి వచ్చాక దాదాపు రూ.250 కోట్ల బకాయిలు చెల్లించాం. అమరావతిలో ఉందన్న ఒక కారణంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం గోడలకే పరిమితం చేసింది. గత ప్రభుత్వ పాపాలను ఒక్కొక్కటిగా సరిచేస్తూ వస్తున్నాం. హెూం శాఖలో సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవమే. త్వరలోనే నియామకాలు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి అనిత పేర్కొన్నారు.

## నేరం జరిగిన 100 రోజుల్లో శిక్ష అమలు చేయడమే లక్ష్యం

అంతకుముందు ఎస్ఐల పాసింగ్ అవుట్ పెరేడ్‌లో సివిల్ ఇండోర్, అవుట్ డోర్ విభాగాల శిక్షణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎస్సైలను మెడల్, సర్టిఫికెట్, చీఫ్ మినిస్టర్ పిస్టల్ తో హెూంమంత్రి అనిత సత్కరించారు. సివిల్, ఏపీఎస్పీ విభాగాల్లో ఫైరింగ్ ఇండోర్, అవుట్ డోర్‌లో ప్రతిభ చాటిన విజేతలకు ట్రోఫీ అందించారు. ఆల్ రౌండ్ ప్రతిభ కనబరచిన ఎస్సైలను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భద్రత విషయంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. 394 మంది ఎస్సైలు శిక్షణ పూర్తి చేసుకోవడం హెూంశాఖకు అదనపు బలం అన్నారు. శిక్షణలో పాల్గొని కష్టాలను లెక్కచేయకుండా అత్యుత్తమ ప్రతిభ చాటిన అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు. మీ కుటుంబ సభ్యురాలిగా మీరు సాధించిన విజయంపట్ల గర్విస్తున్నా. పోలీస్ శాఖలో ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి పోలీస్ నాతోబుట్టువుతో సమానం. ఆర్మీ,పోలీస్ విభాగాలకు పిల్లలను పంపే కుటుంబాల త్యాగం అనిర్వచనీయం. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే పోలీసులందరికీ నా అభినందనలు. ఖాకీ చొక్కా వేసుకోవడం గర్వంతో పాటు బాధ్యత కూడా. ప్రజలకు కష్టమొస్తే దేవుడి తర్వాత పోలీసుల దగ్గరకే వస్తారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని సైబర్ నేరాలను అరికట్టాలి. శిక్షణ పూర్తి చేసుకున్నవారిలో 97 మంది మహిళా ఎస్సైలు ఉండడం పట్ల గర్వపడుతున్నా. చిన్నారులు, మహిళల పై అఘాయిత్యాల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. దాడి, వేధింపులు జరిగిన వంద రోజుల్లో శిక్ష పడే వ్యవస్థను తీసుకువస్తాం. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నెలకొల్పుతాం. కూటమి ప్రభుత్వం వచ్చిన 9నెలల్లో లక్ష కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నాం. ఏఓబీ సరిహద్దుల్లోని వేలఎకరాల గంజాయి సాగును ధ్వంసం చేశాం. పోలీసుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నాం. ప్రతి పోలీస్ స్టేషన్‌కి 2 డ్రోన్లు అందుబాటులో ఉంచుతామని హెూంమంత్రి అనిత వెల్లడించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రజాసంక్షేమ బడ్జెట్‌పై విషప్రచారమా?

- అబద్ధాలు మాట్లాడితే నాలుక చీరేస్తాం
- తప్పుడు లెక్కలతో ప్రజలను పక్కదారి పట్టిస్తారా
- అమరావతి, పోలవరాన్ని భ్రష్టుపట్టించింది నీతి కబుర్లా
- వెలిగొండను బాబు పూర్తి చేస్తే మీరు ప్రారంభించారు
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి ప్రజాసంక్షేమ బడ్జెట్‌ను ప్రవే శపెడితే వైసీపీ నాయకులు తప్పుడులెక్కలు చూపి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు.మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావే శంలో వైసీపీ నేతల తీరును ఎండగట్టారు. జగన్ ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలా స్వరనాశనం చేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని శాండ్, ల్యాండ్, లిక్కర్, రేషన్ మాఫియాల మయం చేశారు. 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ జగన్‌కు బుద్ధి రాలేదు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవే శపెడితే జగన్ ఓర్వలేక తన నీలి మీడియా ద్వారా విషం కక్కుతున్నాడు. ప్రభుత్వం రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి 47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి రూ.5,434 కోట్లు, మహిళా శిశుసంక్షేమానికి,దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి రూ.4,332కోట్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణకు రూ.1,220 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు 31,800 కోట్లు, ఉన్నత విద్యాశాఖకు 2,506 కోట్లు, ఆదరణ పథకానికి వెయ్యి కోట్లు కేటాయించడంతో వైసీపీ వారికి బాధే స్తోంది. కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం మొదలు పెట్టారు. పబ్లిక్ డొమైన్‌లో అనౌన్స్ చేసిన దాన్ని వైసీపీ వారు వక్రీకరిస్తున్నారు. బడ్జెట్‌లో తక్కువ కేటాయించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

## అమ్మఒడితో మోసగించి నేడు అబద్ధాలా..

తల్లికి వందనంకు మేం రూ.9,407 కోట్లు కేటాయిస్తే... కేవలం రూ.8,276 కోట్లు మాత్రమే మేం కేటాయించామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. గతంలో వైసీపీ నాయ కులు అమ్మఒడి పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమంది రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. చెప్పినట్లు రూ.15 వేలు ఇవ్వకుండా ఇంట్లో ఒక్కరికి మాత్రమే రూ.13 వేలిచ్చారు. అది కూడా అరకొరగా ఇచ్చారు.వారు ప్రకటించిన దానికన్నా దాదాపు 1,34,400 మందిని వాళ్లే కుదించేశారు. అమ్మఒడిని నాశనం చేశారు. నేడు కూటమి ప్రభుత్వంపై అభాండా లు వేస్తున్నారు. అమ్మఒడికి 2019లో రూ.6,349 కోట్లు ఇచ్చి నాన్న బుడ్డి నుంచి రూ. 20,046 కోట్లు లాక్కున్నారు. ఇలా 2020-21, 2021-22, 2022-23, 2023-24 మొత్తం కలిపి వీరు అమ్మఒడికి రూ.26 వేల కోట్లు కేటాయించారు. దానికి రూ.96, 516 కోట్లు మద్యం రూపేణ లాక్కున్నారు. వైసీపీ నాయ కులది నోరో, తాటిమట్టో అర్థం కావడం లేదు. మద్యం రేట్లు విపరీతంగా పెంచారు. డిజిటల్ కరెన్సీని పక్కన పెట్టారు. డైరెక్టుగా క్యాష్ డీల్ చేసి దోచుకున్నారని విమర్శించారు.

## దీపం పథకంపైనా వక్రీకరణలా...

మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు దీపం పథకం ప్రవేశపెడితే దాన్ని జగన్ భ్రష్టు పట్టించారు. నేడు దీపం-2 పథకం కింద రూ.2,601 కోట్లు కేటా యించడమే కాకుండా గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లోనే వారికి సిలిండర్ అందించ డంతో పాటు వాళ్ల ఖాతాల్లోకి రూ.800 నుంచి రూ.900 వరకు వేస్తూ 93 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నారు. ఈ లెక్కలను వైసీపీ నాయకులు వక్రీకరిస్తున్నారు. వైసీపీ హయాంలో గ్యాస్ ధర పెరిగితే.. అంతమంది వైసీపీ ఎంపీలను పెట్టుకుని కూడా గ్యాస్ ధరలు తగ్గించమని ఏనాడు కేంద్ర ప్రభుత్వాన్ని అడగలేదు. నేడు ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా కూటమి ప్రభుత్వం ఇస్తోంది. వైసీపీ హయాంలో నిరుద్యోగులు ఉద్యోగాలు కావాలని కోరితే మటన్, చికెన్, ఫిష్ అమ్ముకోండన్నారు. కష్టపడి బాగా చదువుకుని హుందాగా ఉండదలచుకున్న వారికి ఇలానేనా సలహాలా ఇచ్చేది? అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులేమో మనీ ల్యాండరింగ్, సిమెంట్ ఫ్యాక్టరీలు పెట్టుకు ని లాభపడ్డారు. 20 లక్షల మందికి పైగా హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగాలు వచ్చాయంటే అది చంద్రబాబు కృషేని వివరించారు.

## వెలిగొండను పూర్తిచేసింది చంద్రబాబే

వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడడానికి వైసీపీ నాయకులకు సిగ్గులేదా అని హితవుపలికారు. ఈ ప్రాజెక్టు మొదటి టన్నెల్ పూర్తి చేసింది చంద్రబాబే. పూర్తి చేసిన దానిని వైసీపీ నాయకులు ప్రారంభించుకోవడం సిగ్గుచేటు. 2014 నుంచి 2019 వరకు బడ్జెట్‌లో చంద్రబాబు రూ.1973 కోట్లు కేటాయించి రూ.1319 కోట్లు ఖర్చు చేశారు. వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ కూడా చంద్రబాబు హయాంలో చేశారు. దానికి సంబంధించి ఏ యక్షన్ తీసుకోలేదు. ఆర్ఆర్ ప్యాకేజీ వైసీపీ ప్రభుత్వ బడ్జెట్‌లోనే లేదు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారు. అందుకు కూటమి ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తుంటే వైసీపీ నాయకులు అనవసరంగా నోరు పారేసుకుంటున్నారు. జబర్దస్త్ రోజా అమరావతి గురించి అనవసర మాటలు మాట్లాడారు. రోజా నోటికి కళ్లెం పడే రోజు దగ్గరలోనే ఉంది. నారా లోకేష్‌ను ఏకవ చనంతో మాట్లాడారు. అంతకంటే దారుణంగా ఉచ్చరించి మాట్లాడారు. అమరావతి అనేది సెల్ఫ్ సబ్‌స్టైనబుల్ ప్రాజెక్టు అని చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారు. వైసీపీ సన్నాసులకు అది ఏంటో తెలియదు. వైసీపీకి సంపద సృష్టించడం రాదు. సంపద సృష్టించి దాన్ని సంక్షేమానికి ఖర్చు చేయాలనే ధ్యాస లేదని విమర్శించారు.

## అమరావతి, పోలవరాన్ని భ్రష్టుపట్టించింది మీరే

ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులే అవసరం లేదు. అమరావతి సబ్ స్టైనబుల్ ప్రాజెక్టు అని ఈ బడ్జెట్‌లో నిరూపించారు. రైతుల మిగులు భూముల ద్వారా ప్రభుత్వానికి రెండు లక్షల కోట్లు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పు లను వడ్డీతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బును 175 నియోజక వర్గాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. రాజధాని వైపు వైసీపీ వాళ్లు ఉమ్మేయడం సబబుకాదు. వైసీపీ వారికి ఆంధ్ర రాష్ట్రమంటే లెక్కే లేదు. పోలవరం ప్రాజెక్టును బాబు 72శాతం పూర్తి చేశారు. మిగతాది పూర్తి చేయండని ప్రజలు వైసీపీకి మ్యాండెట్ ఇస్తే డయాఫ్రమ్ వాల్ పగలగొట్టేలా చేశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. అదే ముందుకు తీసుకెళ్లి ఉంటే దాదాపు 600 గ్రామాలకు సాగు, తాగునీరు అంది ఉండేది. ఉత్తరాంధ్రలో ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందేవి. 20 టీఎంసీ నీరు వాడుకునే వారు. సంపద సృష్టిం చడం కూటమి ప్రభుత్వానికి రాలేదని బుగ్గన మాట్లాడడం అతని అవివేకం. పట్టిసీమ ప్రాజెక్టు గురించి వైసీపీ నాయకులు తెలుసుకోవాలి. చంద్రబాబు ఆలోచన వల్ల నేడు పట్టిసీమ వల్ల రూ.44వేల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వస్తోందని గుర్తుచేశారు. చంద్రబాబు కక్ష సాధింపు ఏరోజు చేయరు.. చేయమని ఇతరులు చెబితే సహించరని స్పష్టం చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఉగాది నుంచి ఉచిత బస్సును కూడా ప్రవేశపెట్టబోతున్నాం. మే నుంచి తల్లికి వందనం ఇవ్వబోతున్నాం. అన్నదాత సుఖీభవ పథకానికి నిధులు కేటాయించడం జరిగింది. జగన్ నవరత్నాలేమయ్యాయి.. బంగాళాఖాతంలో కలిసిపోయాయి. మేం సూపర్ 6 సూపర్‌గా అమలు చేస్తున్నాం. వైసీపీ హయాంలో దోచుకోవడానికి నాలుగుజోన్లలో నలుగురిని పెట్టారు.వారిలో ఒకరు రాజీనామా చేశారు. ఇప్పటికైనా బడ్జెట్‌పై అబద్ధాలు మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు.

# సూపర్‌సిక్స్ అమలు చేసి తీరుతాం

- రైతులకు, బీసీలకు పెద్దపీట
- జూన్ నుంచి మరో రెండు పథకాలు
- ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తాం
- జగన్‌లా మాట తప్పే నైజం కాదు
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పెనుకొండ(చైతన్యరథం) ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీతో పాటు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. అన్నదాత పథకాన్ని కూడా జూన్‌లోనే అమలు చేయ నున్నట్లు తెలిపారు. ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భం గా రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం సోమందేపల్లి మండలం మాగెచెరువులో ఎన్నికలల్లో ఇచ్చిన మాటకు కట్టుబడుతూ రూ.12లక్షలతో నిర్మిం చిన సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామం లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని తెలిపారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత ఇసుక, మహి ళలకు ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లను అందజేస్తు న్నాం. వచ్చే జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడిం చారు. తల్లికి వందనం పథకం కింద స్కూల్‌కు వెళ్లే ప్రతివిద్యార్థికి ఏటా రూ.15వేలు ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అందరికీ ఇస్తాం. జగన్‌లా తమ నాయ కుడు మాట తప్పే మనిషి కాదు. అమ్మఒడి పేరుతో స్కూల్‌కు వెళ్లే విద్యార్థులందరికీ సాయమందిస్తామని చెప్పి తల్లులను జగన్‌మోసం చేశాడని విమర్శించారు. కేవలం ఇంటిలో ఒకరికి మాత్ర మే అమ్మఒడి పథకం వర్తింపజేశారని గుర్తుచేశారు.

### త్వరలో రేషన్‌కార్డులు, ఆటోలు, కుట్టుమిషన్లు

త్వరలో నూతన రేషన్‌కార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు ఆర్థికసాయం అందిస్తామని, కొత్తగా నిర్మాణాలు కూడా చేప ట్టనున్నామని తెలిపారు. త్వరలో నిరుద్యోగ యువతకు ఆటోలు కూడా పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. వాటితో పాటు డెయిరీ, ఇతర యూనిట్లు కూడా నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. 2024-25కు సంబంధించి కొంతమందికి ఇప్పటికే స్వయం ఉపాధి యూనిట్లు కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నామని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతన లబ్ధిదారులతో యూనిట్లు నెలకొల్పనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో 85 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలోనూ పంపిణీ చేయనున్నామని చెప్పారు. సోమందేపల్లిలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నామని, మహిళలంతా పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు. పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామని తెలిపారు.

### బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు పెద్దపీట

బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు సీఎం చంద్రబాబు పెద్దపీట వేశారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రూ.3,22,359 కోట్లు భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నా రు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీఎత్తున నిధులు కేటాయించినట్లు చెప్పారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం అమలుకు రూ.9,407 కోట్లు, వ్యవసాయానికి రూ.48,340 కోట్లు కేటాయించారు. రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేటాయింపులు చేశారని వివరించారు.

### ప్రజలను మోసగించిన జగన్

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రాయలసీమలో ఒక్క సాగునీ టి ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, కనీసం కాలువల్లో తట్ట మట్టి కూడా వేయలేదని మంత్రి సవిత మండిపడ్డారు. సీపీఎస్ రద్దు అంటూ సీపీఎస్ ఉద్యోగులను, మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను జగన్ వంచించారని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా మార్చాలని రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే హంద్రీనీవా రెండో దశ పనులు మొదలయ్యాయి. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

### మాగెచెరువు నాకు మెట్టినిల్లు

రాంపురం పుట్టినిల్లయితే..మాగెచెరువు తనకు మెట్టినిల్లు అని పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయకపోయినా మాగెచెరువు వాసులు తనకు అత్యధిక మెజార్టీ కట్టబెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ గ్రామంలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించినట్లు వెల్లడించారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని స్పష్టంచేశారు. నూతన సీసీ రోడ్లు, కాలువలతో వాటర్ ట్యాంకు నిర్మాణా నికి కూడా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, నూతన ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.

### చేసిన తప్పులకు శిక్షలు తప్పవు

చట్టవిరుద్ధంగా ఎవరు వ్యవహరించినా శిక్ష తప్పదని తెలిపారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదు. జగన్ హయాంలో వైసీపీ మూకలు బరితెగించి రాజ్యాం గాన్ని అతిక్రమించి దౌర్జన్యాలకు, దారుణాలకు ఒడిగట్టారు. మహిళలపై వేధింపులకు దిగారు. వారందరూ ఇప్పుడు శిక్ష అనుభవిస్తున్నారు. చట్టం తన పని తాను చేసు కుపోతుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబును, తనతో సహా మంత్రులు అచ్చెన్నా యుడు, కొల్లు రవీంద్రను, స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు మరెందరో టీడీపీ నాయ కులపై తప్పుడు కేసులు పెట్టి జగన్ ప్రభుత్వం వేధించలేదా? అని ప్రశ్నించారు.

### నేటి జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న ఇండి యన్ డిజైన్స్ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత కోరారు. ఈ జాబ్‌మేళాలో ఎంపికైన వారికి టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి రూ.13 వేల జీతంతో పాటు ఇంటెన్సివ్ కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. యువతతో పాటు మహిళలు కూడా ఈ జాబ్ మేళాను వినియోగించుకోవాలని కోరారు.

# క్రీడాకారుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యం

## - శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



తాడేపల్లి (చైతన్యరథం): క్రీడాకారుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమని, క్రీడాకారుల భవిష్యత్తే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. కాకినాడకు చెందిన జాతీయ క్రీడాకారిణి ఎస్.కె యాసిన్ మంగళగిరి నియోజకవర్గం కొలనుకొండలోని శాప్ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో రవినాయుడుని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి యాసిన్ మాట్లాడుతూ ఉత్తరాఖండ్ వేదికగా జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగిన 38వ జాతీయ క్రీడల్లో జిమ్నాస్టిక్స్‌లో భాగంగా ట్రామ్పోలిన్ వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు వివరించారు. జిమ్నాస్టిక్స్ విభాగంలో ఆమె సాధించిన పతకాలు, విజయాలను తెలియజేశారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ఉపయుక్తంగా ఉంటుందని కోరారు. పోటీల్లో పాల్గొనే క్రమంలో యూనివర్సిటీ అటెండెన్స్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందిని వివరించగా పరిష్కారం దిశగా తక్షణమే శాప్ ఛైర్మన్ స్పందించారు. అనంతరం క్రీడాకారిణిని అభినందిస్తూ భవిష్యత్తులో అత్యుత్తమంగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, క్రీడావసతులు, ప్రోత్సాహకాల పరంగా శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని శాప్ ఛైర్మన్ హామీ ఇచ్చారు.

### ఎస్‌ఆర్‌ఎమ్ నేషనల్ స్పోర్ట్స్ ఫెస్ట్‌లో పాల్గొన్న శాప్ ఛైర్మన్

మంగళగిరి నియోజకవర్గంలోని ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్సిటీ ఆహ్వానం మేరకు యూనివర్సిటీలో నిర్వహించిన ఉద్గమ్-2025 నేషనల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ముగింపు వేడుకకు శాప్ ఛైర్మన్ రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీకి విచ్చేసిన శాప్ ఛైర్మన్‌కి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ కౌన్సిల్, క్రీడాకారులు, విద్యార్థుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభలో క్రీడాకారులనుద్దేశించి శాప్ ఛైర్మన్ ప్రసంగించారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్సిటీ చేస్తున్న కృషి, అనుసరిస్తున్న క్రీడా ప్రాధాన్యతలను వివరిస్తూ ఉత్తేజపూరిత ప్రసంగంతో విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపారు. అనంతరం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ కౌన్సిల్ డా.సుస్మితా సింగ్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డా.రేవతి బాలకృష్ణన్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ సీఎల్ఎమ్ డా.అనూప్ సింగ్ సూర్యవంశీతో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



# పర్యాటక పెట్టుబడుల కోసం జర్మనీ పర్యటన

- మార్చి 4 నుంచి ఐటీబీ బెర్లిన్-2025 సదస్సు
- అంతర్జాతీయంగా పెట్టుబడులు తీసుకొస్తాం
- ఏపీని ప్రపంచ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం
- త్వరలో మరో మూడుచోట్ల పర్యాటక సదస్సులు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



రాజమండ్రి(చైతన్యరథం): సుస్థిర, బాధ్యతాయుత, సమగ్ర, పర్యావరణహిత పర్యాటక విధానాలతో అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా మార్చి 4 నుంచి 6 వరకు మూడురోజుల పాటు జర్మనీలో జరిగే ఐటీబీ బెర్లిన్-2025 ఎక్స్‌పో సెంటర్ సిటీ వేదికగా సదస్సులో పాల్గొననున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం రాజమండ్రిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జర్మనీ పర్యటన వివరాలు వెల్లడించారు. ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఏపీని ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు,వేగవంతమైన పర్యాటకాభివృద్ధికి జర్మనీ వేదికగా నిలుస్తుందని ఆకాంక్షించారు. తనతోపాటు ఎండీ ఆమ్రపాలి పాల్గొని పర్యాటక రంగంలో అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షిస్తామని పేర్కొన్నారు. అడ్వెంచర్, కల్చర్,లగ్జరీ, మెడికల్, హెల్త్, ఎంఐసీఈ, టెక్నాలజీ, లగ్జరీ ట్రావెల్, టూరిజం సెక్టార్‌లో ఉపాధి అవకాశాలు, ప్రపంచ గమ్యస్థానంగా స్థానిక ప్రాంతాలను ఎలా తీర్చిదిద్దాలి వంటి అంశాలకు మార్గదర్శకత్వంగా వేదిక నిలుస్తుందన్నారు. ప్రధానంగా సాంకేతిక పరివర్తన(డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్), సుస్థిర అభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మార్కెట్ ట్రెండ్స్ ప్రధానాంశాలుగా ఈవెంట్ జరుగనుందని వివరించారు.

### జర్మనీ వేదికగా వరుస సమావేశాలు

ప్రధానంగా 30 మందికి పైగా పెట్టుబడిదారులతో తనతో పాటు టూరిజం ఎండీ ఆమ్రపాలి ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరుపుతాం. ఏపీ పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలపై వరల్డ్ మీడియాతో నిర్వహించే పత్రికా సమావేశంలో ప్రసంగించి అంతర్జాతీయంగా ఏపీ పర్యాటక రంగం గురించి తెలియజేస్తాం. అంతేగాక జర్మనీ లోని భారత రాయబారి హెచ్.ఈ.అజిత్ గుప్తే ఆధ్వర్యంలో అక్కడే నివాసముంటున్న ప్రవాస భారతీయులు, వివిధ అంతర్జాతీయ పర్యాటక, వాణిజ్య సంబంధిత వాటాదారు లతో కలిసి పర్యాటక రంగంలో ఏపీ ప్రత్యేకతను వివరిస్తాం. అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడంతో పాటు పెట్టుబడులకు గమ్యస్థానంగా మారు స్తామని వివరించారు. నూతన పర్యాటక పాలసీ, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా, పీపీపీ విధానం, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలు వివరించనున్నాం. పర్యాటక, అతి థ్య రంగాల్లో కల్పించే మౌలిక సదుపాయాలు, ఎకో టూరిజంలో ఉన్న పెట్టుబడి అవకా శాలను హైలెట్ చేస్తాం. ఏపీని ఒకవైపు ఆహ్లాదం, మరో పక్క ఆదాయం ఇచ్చే ప్రాంతం గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాం. సదస్సు అనంతరం మరో రెండు రోజులు వివిధ ప్రాంతాల పెట్టుబడిదారులతో ప్రత్యేకంగా సమావేశమై పెట్టుబడులు ఆహ్వానిస్తామని వివరించారు. త్వరలోనే తిరుపతి, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులలో టూరిజం ఇన్వెస్టర్ల సమ్మిట్‌లు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు.

### త్వరలోనే బీచ్‌లను అభివృద్ధి చేస్తాం

దేశంలో 7 బీచ్‌లు బ్లూఫాగ్ సర్టిఫికేషన్ పొందితే అందులో రాష్ట్రంలోని రుషికొండ బీచ్ ఒకటి. బ్లూఫాగ్ సర్టిఫికేషన్ పొందడం ద్వారా అంతర్జాతీయ గుర్తింపుతో పాటు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు వస్తాయి. తద్వారా సరైన నిర్వహణతో బీచ్ పొడవునా పరిశుభ్రతకు పెద్దపీట వేయడం జరుగుతుంది. ఇప్పటికే కాకినాడ, సూర్యలంక, నెల్లూ రులోని మైపాడ్, మచిలీపట్నం బీచ్‌లకు బ్లూఫాగ్ సర్టిఫికెట్ల కోసం కృషి చేస్తున్నాం. తద్వారా ఆయా ప్రాంతాల్లో మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. టూరిజంతో పాటు ట్రావెల్ రంగం అభివృద్ధి కూడా ముఖ్యమని వివరిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని విమానాశ్రయాలను పెంచుకోవడం ద్వారా అంతర్జాతీయంగా కనెక్టివిటీ పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. తద్వారా అంతర్జాతీయ పర్యాటకులు ఏపీకి వచ్చేందుకు అనువుగా ఉంటుంది. పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు.

### రాయితీలు మెచ్చి వెల్లువలా పెట్టుబడులు

ఒబెరాయ్, మేఫైర్, తాజ్ గ్రూప్‌లు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మెచ్చి పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారు. ఎట్మాస్ఫియర్ గ్రూప్ వైజాగ్, తిరుపతిలో పెద్దఎత్తున హోటళ్లు, రూమ్స్ పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. రాష్ట్రంలోని హరిత రిసార్ట్స్ టాప్ క్లాస్ రిసార్ట్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. జిల్లా టూరిజం అభివృద్ధి కౌన్సిల్ ద్వారా కలెక్టర్, ఎంపీ, ప్రజాప్రతి నిధులు, తాను కలిసి కడి యం నర్సరీల దగ్గర రిసార్ట్‌లు నిర్మించే ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. పెట్టుబడి దారు లకు భూమి అవసరమైతే ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే చాలా పర్యాటక ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయి. సీఎం సూచనల మేరకు రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో 50 వేల గదులు తయారయ్యేలా తాము అడుగులు వేస్తున్నాం. ఈ ఏడాది చివరి నాటికి 5000 గదులు నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. పిచ్చు కలంకను పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

### నాడు వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యం

గత ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లపై వ్యక్తిగత విమర్శలు చేసేందుకు నాటి పర్యాటక మంత్రి పనిచేశారు. బూతుల గురించి చెప్పారు కానీ అద్భుతమైన సౌందర్యాలున్న ఏపీని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఏనాడూ కృషి చేయలేదు. రుషికొండలో వైసీపీ నిర్మించిన అక్రమ ప్యాలెస్‌పై ఏప్రిల్, మేలో నిర్ణయం తీసుకుం టామని చెప్పారు. ఇప్పటికే గండికోట, అఖండ గోదావరి ప్రాజెక్టులు మంజూరు అయ్యా యి. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళితే ఏప్రిల్ నుంచి రెండు మూడు పెద్ద ప్రాజెక్టులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత డీపీఆర్‌లు తయారుచేసుకోమ ని కేంద్ర మంత్రి సూచించినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విశాఖ, తిరుపతి, అమరావతి, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, కాకినాడలో మరిన్ని పెద్ద ప్రాజెక్టులు ఇచ్చేందుకు కేంద్రం సానుకూలంగా ఉంది. కేరళ, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లకు మించిన ప్రకృతి సౌందర్యాలు ఇక్కడ ఉన్నా సరైన ప్రాచుర్యం లేక పర్యాటక రంగంలో వెనుకబడింది. అసెంబ్లీ సమావేశాలు స్పష్టికీ అంతర్జాతీయ వేదికపై పెట్టుబడులు ఆహ్వానించేందుకు ప్రోత్సహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా సంక్షేమానికి జగన్‌రెడ్డి పాతర

- వారిని అన్ని విధాలా మోసగించారు
- నేరాలు ఘోరాల్లో ఏపీని ముందు నిలిపారు
- సున్నా వడ్డీని కుదించి దగా చేశారు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఎగ్గొట్టారు
- ఉపయోగపడే పథకాలను రద్దు చేశారు
- గత పాలనంతా దోచుకుని దాచుకోవడమే
- మహిళా సంక్షేమానికి చంద్రబాబు కృషి
- వారి కోసం ఎన్నో మంచి పనులు చేశారు
- మాజీ మంత్రి పీతల సుజాత



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ నేతలు గత పాలనలో మహిళలు ఉన్నారన్న సంగతే మరచి మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడమే కాకుండా నేడు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటని టీడీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. అనేక మహిళా పథకాలను రద్దు చేయటమే కాకుండా, మహిళలపై ఎన్నో నేరాలు ఘోరాలు జరిగినా పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రూ.3,22,359 కోట్లతో ప్రవేశపెట్టిన ఏపీ బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుం ది. మహిళా శక్తిని గుర్తించి మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం హర్షించేయమని సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించేలా చంద్రబాబు నిత్యం ఆలో చిస్తుంటారు. చంద్రబాబు మహిళా పక్షపాతి.. వారి మేలు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మహిళా శిశు సంక్షేమానికి రూ.4,332 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడమే ఇందుకు నిదర్శనం. మహిళల తరపున ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత లు చెబుతున్నాం. పురుషులతో సమానంగా ఆస్తిలో హక్కు కల్పించి అన్న నందమూరి తారకరామారావు మహిళల ఆత్మగౌరవాన్ని పెంచితే దాన్ని కొనసాగిస్తూ మహిళలు వారి కాళ్లమీద వారు నిలబడేలా డ్వాక్రా గ్రూపులను తీసుకు వచ్చి ఘనత చంద్రబాబుదని స్పష్టం చేశారు. మహిళల పేరు మీద ఇళ్లపట్టాలు ఇవ్వడం, మహిళలకు కండక్టర్ జాబులు ఇవ్వడం, మహిళల పేరు మీద ప్రభుత్వ కార్డులు ఇవ్వడం వంటి గొప్ప నిర్ణయా లు తీసుకుని మహిళలకు సరైన గుర్తింపునిచ్చారని పేర్కొన్నారు.

### మహిళలను మోసగించిన జగన్‌రెడ్డి

ఈ బడ్జెట్ మహిళా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతుంది. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉంది...మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తుంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మహిళా సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. గత వైసీపీ పాలన అంతా దోచుకోవడం దాచుకోవడమే. తల్లిని చెల్లిని కూడా గెంటేసిన వ్యక్తికి బయటి మహిళలను అక్కా చెల్లి అంటూ పిలిచే అర్హత ఎక్కడిది? అని ప్రశ్నించారు. ఉచిత ఇళ్ల పేరుతో మహిళలను మోసం చేశారు. ఓటీఎస్ అంటూ రూ.10వేల నుంచి రూ.30 వేల వరకు దండుకున్నారు. సెంటు పట్టా పేరుతో పేదలను వంచిం చారు. టీడీపీ పాలనలో కట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు. టీడీపీ పాలనలో అమలైన పెళ్లి కానుకను రద్దు చేశారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచకుండా ఇబ్బంది పెట్టారు. గంజాయి, డ్రగ్స్,నాసిరకం మద్యం అమ్మకాలతో దోపిడీకి తెరలేపారు. మహిళలపై దాడు లు జరుగుతున్నా పట్టించుకోలేదు. సున్నా వడ్డీని ఐదు లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని చెప్పి మూడు లక్షలకు కుదించారు. ఆ వడ్డీని కూడా ఆయన కట్టలేదు కేంద్రమే భరించింది. జగన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు ఒక్క రూపాయి ఇవ్వకపోగా.. డ్వాక్రా మహిళలు దాచుకున్న అభయహస్తం నిధులు రూ.2100కోట్లను దారి మళ్లించి డ్వాక్రా మహిళలకు అన్యాయం చేశారు. మళ్లీ వీళ్లకు డ్వాక్రా మహిళల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు.

### పేదలు, మహిళల కడుపుకొట్టిన పాపం జగన్‌రెడ్డిదే

అమ్మఒడి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డితో దాదాపు రూ.70 వేలు దండుకున్నారు. మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహిస్తామని చెప్పి ఇవ్వకుండా ఎగ్గొట్టారు. బాలికలకు బడికొస్తా పథకంలో భాగంగా అమలు చేసిన సైకిళ్ల పంపిణీని పక్కన పెట్టారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లి బిడ్డను సురక్షితంగా ఇంటికి తీసుకువెళ్లేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవలు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. గిరిజన ప్రాంతాల్లో మహిళల కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్స్‌లను ఆపేశారు. గిరిజన గర్భిణుల కోసం ఏర్పాటు చేసిన వసతిగృహాలను మూసేశారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్‌లను అటకెక్కించారు. పండుగలకు పేదలకు ఇచ్చే రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి కానుక లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. దిశ పేరుతో డ్రామాలు ఆడారే తప్ప జగన్ పాలనలో ఆడబిడ్డకు రక్షణగా నిలిచే ఒక్క రక్షణ వ్యవస్థ కూడా లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని వివరించారు.

### మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దుతున్నాం

వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తీసుకు వచ్చేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. జగన్ పాలనలో కుదించిన సున్నా వడ్డీ పరిమితి మూడు లక్షల నుండి మళ్లీ దాన్ని ఐదు లక్షలకు పెంచుతున్నాం.ఒక్కో సభ్యురాలికి 50వేల నుంచి లక్ష వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం. వడ్డీ రాయితీరుణాలను త్వరలో పదిలక్షల వరకు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారికి పెట్టిబడి రాయితీని 35శాతం నుంచి 40శాతం పెంచాం.ఎన్నికల హామీల్లోభాగంగా అంగన్‌వాడీలు,ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ చెల్లించేందుకు బడ్జెట్లో రూ.60కోట్లు కేటాయించడం చాలా మంచి విషయం. గత ఐదేళ్ల పాలనలో అక్రమాలు అవినీతే.. అందుకే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. తమకు అధికారం ఇచ్చారు. వారి ఆశలు ఆశయాలను నెరవేరుస్తూ ఒక్కొక్క హామీలను అమలు చేసుకుంటూ వెళుతున్నట్లు చెప్పారు. పాఠశాలలు ప్రారం భమైన వెంటనే తల్లికి వందనం అమలు చేస్తాం. తల్లికి వందనంపై వైసీపీ పేటీఎం బ్యాచ్ దారుణంగా ట్రోల్ చేశారు. అర్హత ఉంటే వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు కూడా రూ.15 వేలు ఇస్తాం. ఇది ప్రజల ప్రభుత్వం..ప్రజా పాలన నడుస్తుంది.. ప్రజలు సంతోషంగా ఉండటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): మండలం వాడపాలెం కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించడం జరిగిందని ఈ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. నేడు నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 51 వినతులు వచ్చాయని వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని సత్యానందరావు తెలిపారు.

## కాలు విరిగినా బ్యాండేజ్‌తో పరీక్షకు హాజరైన విద్యార్థి



శ్రీకాకుళం (చైతన్యరథం): విద్యార్థి కెరీర్‌లో పరీక్షలు చాలా ప్రధానమైనవి.అందుకే ఎట్టి పరిస్థితుల్లోను పరీక్షలలో తప్పకూడదని దాదాపుగా ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేస్తారు. పరీక్ష రాశాక వచ్చే ఫలితాలు మాట ఎలా ఉన్నా ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎంతటి కష్టమొచ్చినా వాటిని ఎదుర్కొని పరీక్ష రాసేందుకే ఆసక్తి చూపిస్తారు చాలామంది విద్యార్థులు. ఇలా ప్రతికూల పరిస్థితుల్లోను పరీక్ష కేంద్రానికి హాజరై ఎగ్జామ్స్ రాసిన చాలామంది విద్యార్థులను గతంలో పలు సందర్భాలలో చూశాం. వారి గురించి విని ఇన్స్పైర్ అయిన సందర్భాలను చూశాం. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన వేల శ్రీకాకుళం జిల్లాలో తొలిరోజు అలాంటి ఘటనే అందరిని ఆకట్టుకుంది. జిల్లాలోని నరసన్నపేటలో ఈ ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి ప్రమాదంలో ఎడమ కాలు విరిగిపోగా బ్యాండేజ్ తోనే పరీక్ష రాసేందుకు తరలివచ్చాడు. నరసన్నపేటలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ రావడంతో కుటుంబ సభ్యుల సహాయంతో పరీక్ష రాసేందుకు ఎగ్జామినేషన్ సెంటర్‌కి వచ్చాడు ఆ విద్యార్థి. ఈ క్రమంలో విద్యార్థి పరిస్థితిని చూసి ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న పరీక్షా కేంద్రానికి విద్యార్థిని మోసుకువెల్లేందుకు పరీక్ష కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తోన్న పోలిస్ కానిస్టేబుల్ కుటుంబసభ్యులకు సహకరించాడు. ప్రమాదంలో గాయపడి విద్యార్థి నడవలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ పరీక్ష రాయాలన్న పట్టుదలతోనే అతనిని పరీక్ష కేంద్రానికి తీసుకొచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక ఈ సీన్ చూసినవారు విద్యార్థి చిత్తశుద్ధిని కొనియాడారు. ఇంత కష్టంలోనూ పరిక్షరాసేందుకు వచ్చిన విద్యార్థి పరీక్షలలో తప్పనిసరిగా పాస్ కావాలని కోరుకున్నారు. కొందరైతే విద్యార్థికి వీల్ చైర్ ఏర్పాటు చేయటం, గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించటం చేస్తే బాగుణ్ణు కదా అంటూ గుసగుసలాడుకున్నారు.

## విజయవాడ విద్యార్థికి రూ.2.40 కోట్ల అమెరికా స్కాలర్‌షిప్



విజయవాడ (చైతన్యరథం): అమెరికాలో విదేశీ విద్యపై ఆందోళనలు, అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో విజయవాడకు చెందిన విద్యార్థికి ఏకంగా 2 కోట్ల 40 లక్షల రూపాయల స్కాలర్‌షిప్‌తో ఇంజనీరింగ్‌లో ప్రవేశ అవకాశం లభించింది. ఇన్విక్టా కన్సల్టెన్సీ సంస్థ ద్వారా విదేశీ విద్య అవకాశాలపై సలహాలు, సూచనలు తీసుకున్న మిరియాల ఆదిత్య, అమెరికాలో ఉత్తమ పది యూనివర్సిటీలలో ఒకటైన మిల్వాకీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ బాచిలర్స్ డిగ్రీలో చేరేందుకు ఎంపికయ్యాడు. విజయవాడలోని ఇన్విక్టా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానందమూర్తి, డైరెక్టర్ కృష్ణమోహన్, శారదీ జూనియర్ కళాశాల డైరెక్టరు శారదాదేవి తదితరులు ఆదిత్యను అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 98 శాతం మార్కులు సాధించడంతోపాటు SAT, IELTS ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాడని, తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా 2 కోట్ల 40 లక్షల స్కాలర్‌షిప్ పొందడం విశేషమని ఇన్విక్టా ఎండీ పేర్కొన్నారు. మరో 16 మంది ఇన్విక్టా విద్యార్థులకు కోటి రూపాయలకుపైగా ఉపకారవేతనం లభించిందన్నారు.

## పూర్తి కాని వెలిగొండను జాతికి అంకితం చేసిన జగన్‌ను జనం క్షమించరు

- ●వెలిగొండ పూర్తవ్వలేదనే నిజాన్ని వైసీపీ నేతలు అంగీకరిస్తున్నారు
- ●పూర్తి కాని ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన జగన్‌కు సిగ్గుందా?
- ●ప్రకాశం జిల్లా ప్రజలకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ●మంత్రి నిమ్మల రామనాయుడు డిమాండ్



పాలకొల్లు (చైతన్యరథం): అధికారం కోల్పోయినా అబద్దాలు ఆడటంలో వైసీపీ నేతలు, ఆపార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఎక్కడా తగ్గడంలేదని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామనాయుడు విమర్శించారు. ప్రజలను ఏమార్చడానికి, అబద్దాలు ఆడటానికి వైఎస్సార్ సిపి నేతలు ఒకరినొకరు పోటీ పడుతున్నారని ఎద్దేవాచేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో వెలిగొండకు 3వేల కోట్లు కేటాయించాలని వైసిపి ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతున్నారంటే, వెలిగొండ పూర్తవ్వలేదనే నిజాన్ని వారు అంగీకరిస్తున్నారని తెలిపారు. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును నాడు జగన్ జాతికి ఎలా అంకితం చేశాడో సమాధానం చెప్పాలి అని ఆయ డిమాండ్ చేశారు. తండ్రి శంఖుస్థాపన చేస్తే, కొడుకు పూర్తి చేశాడని, ప్రచారం చేసుకుని, సంబరాలు చేసుకున్నారని దుయ్యబట్టారు. అబద్దాలను మర్చిపోయి, నేడు బడ్జెట్ లో కేటాయింపులు గురించి వైఎస్సార్ సిపి నేతలు, ఏముఖం పెట్టుకుని అడుగుతున్నారని విమర్శించారు. వెలిగొండ పూర్తయినా టిడిపి ప్రభుత్వం నీరివ్వట్లేదని, మీ అసత్య, అవినీతి పత్రిక లో అబద్దాలు రాయించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అబద్దానికి హద్దులు ఉండవు, కానీ అబద్దాలు మాట్లాడేవాళ్ళకు కూడా అపారమైన జ్ఞాపక శక్తి ఉండాలి. లేకపోతే జగన్ లానే అభాసుపాలవుతారని హితవు పలికారు. పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడానికి, జాతికి అంకితం చేయడానికి జగన్ కు సిగ్గు ఉందా అని ఆయన అన్నారు. పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసినట్లుగా, జాతికి అంకితం అంటూ, మోసం, దగా చేసిన జగన్, ప్రకాశం జిల్లా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వెలిగొండపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి నీళ్ళందించడానికి వీలుగా, హెడ్ రెగ్యులేటర్, రెండో టన్నెల్ లైనింగ్, బెన్సింగ్ పనులు, టన్నెల్ లో ఉన్న 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులు, ఫీడర్ కెనాల్ వాల్, లైనింగ్ పనులు, టన్నెల్ లో చిక్కుకున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపు పనులు అన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. నల్లమలసాగర్ రిజర్వాయర్ కు నీరు తరలించేందుకు వీలుగా ముందు ఆర్అండ్ఆర్ కు వేయికోట్లు రూపాయలు నష్ట పరిహారం అందించడంతో పాటు, నిర్వాసితులకు పునరావాస కాలనీలు సైతం నిర్మించి, 2026 జూలై కల్లా రిజర్వాయర్ ను కృష్ణా జలాలతో నింపి, ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో పని చేస్తాం అని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## కలసికట్టుగా పని చేద్దాం... ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం



పిఠాపురం (చైతన్యరథం): ఈ నెల14న జరగనున్న జనసేనపార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్‌తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉన్నదని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హెూలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అన్నట్లు మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో శనివారం కాకినాడలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నుంచి ఎన్నికైన ఎంపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, పీఓసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ “పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, అటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నామని మనోహర్ అన్నారు.

## గ్రామ ప్రజలతో సమావేశమైన పంచాయతీ ఛాంపియన్స్

- ●సమగ్ర గ్రామీణాభివృద్దే ఎంపి కేశినేని శివనాథ్ లక్ష్యం



విజయవాడ (చైతన్యరథం): ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ఆదేశాల మేరకు ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ శిక్షణలో పొందిన పంచాయతీ ఛాంపియన్స్ మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామంలో సమగ్ర గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు మొదలుపెట్టారు. శనివారం గంగినేని గ్రామంలో డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ... ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తన పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామల పరిపూర్ణ వికాసంలో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్‌గా జి.కొండూరు మండలంలోని ఆరు గ్రామాలను క్లస్టర్‌గా తీసుకున్నట్లు తెలిపారు. పంఛాయతీ ఛాంపియన్స్ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలు మేరకు గ్రామంలో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చటం కోసం ఒక ప్రణాళికగా పని చేస్తారని వివరించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ జివి నరసింహారావు మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామిక వేత్త వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని ముందు తీసుకువెళ్లుందుకు ఎంపి కేశినేని శివనాథ్ కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో ప్రణాళిక బద్దంగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. గ్రామల పరిపూర్ణ వికాసం కోసం ఆసక్తి గల యువకులకి శిక్షణ ఇప్పించి పంచాయతీ ఛాంపియన్స్ గా తయారు చేశారని, వారు గ్రామంలో తాగునీరు-సాగునీరు సమస్య రాకుండా, వ్యవసాయం, పరిసరాల పరిశుభ్రత, వైద్యం, విద్య ఎలా అభివృద్ధి చేయాలో అనే అంశంపై కృషి చేస్తారని వివరించారు. గ్రామాల్లో ప్రజల ఆర్థిక అభివృద్ధి, కుటీర పరిశ్రమ స్థాపన, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం, ఉపాధి అవకాశాల మెరుగుదల కోసం పంచాయతీ ఛాంపియన్స్ కృషి చేయటంతో పాటు ప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. అదనపు ఆదాయం కోసం ప్రజలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలన్నారు. ఇందుకోసం పంచాయతీ ఛాంపియన్స్ అవగాహన కల్పిస్తారని చెప్పారు.

## రాష్ట్ర స్థితిని మార్చే సానుకూల ప్రగతిశీల బడ్జెట్ : మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




మైలవరం (చైతన్యరథం): రాష్ట్ర స్థితిని గతిని మార్చే సానుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. రైతుల గురించి, పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌రెడ్డికి, వైసీపీకి లేదన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధన దిశగా డబుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తుందని వ్యాఖ్యానించిన ఆయన ఈ మేరకు శనివారం గొల్లపూడిలో మీడియాతో మాట్లాడారు... ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలు చేస్తామని ధైర్యంగా, గర్వంగా చెప్తున్నామని, విధ్వంసం నుండి పునర్నిర్మాణం వైపు రాష్ట్రాన్ని నడిపించడం కోసం సమగ్ర విధానంతో బడ్జెట్ రూపొందించిన కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతిపక్ష హోదా కావాలంటూ మారం చేసే జగన్‌రెడ్డి బడ్జెట్ ప్రవేశపెట్టి 24 గంటలైనా తాడేపల్లి ప్యాలెస్‌లో బ్లూ మీడియా ముందుకు రాకలేకపోయాడంటేనే అర్థమౌతుందన్నారు. మూడు దశాబ్దాల రాజకీయ చరిత్ర గల ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు గర్వపడే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ రూ.3,22,359 కోట్లతో సూపర్‌బడ్జెట్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 72 శాతం పూర్తిచేసిన పోలవరాన్ని నాశనం చేసి ఐదేళ్ళ వెనక్కి నెట్టారు. విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రం నష్టపోయిందని, పోలవరం బనకచర్ల అనుసంధానం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు మొదలుపెడితే జగన్‌రెడ్డి పనులు ఆపేసి కాంట్రాక్టర్లను వెళ్ళగొట్టారు. కృష్ణానదిపై వైకుంఠపురం దాములూరు బ్యారేజీ పనులు ఆపేశారు. దేశంలో 27,500 కోట్లు పెన్షన్ల కోసం పెట్టిన ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని అన్నారు. ఐదేళ్ళ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డికి ప్రజల బుద్ధి చెప్పినా తన తీరులో మార్పు రాలేదు.

## విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లితండ్రులదే : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): స్కూల్స్‌లో చదివే విద్యార్థులు ఆనందంగా చదువుకోవాలి కానీ, ఒత్తిడితో కాదనీ, అందుకు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు వారికి సహకరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. శనివారం గుంటూరు యస్.వి.యన్ కాలనీలో చిన్మయ్య విద్యాలయం స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారని, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకోని, విద్యతో పాటు నైపుణ్యను పెంచుకోవాలని, ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అనంతరం వివిధ పోటిలలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

## వైసీపీ దురాగతాలకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి పోతుగంటి పీరయ్య



విజయవాడ (చైతన్యరథం): దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వీరాభిమానిగా తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తగా జీవనయానం ప్రారంభించిన పోతుగంటి పీరయ్య పార్టీలో ఉన్నతస్థాయికి చేరుకుని, నిరంతరం సైనికుడివలె పోరాటం సాగించారని, పీరయ్య మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. కడపకు చెందిన టీడీపీ నాయకుడు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మాజీ కౌన్సిల్ మెంబర్ పోతుగంటి పీరయ్య మృతి చెందారు. ఈ మేరకు ఆయన సన్నిహితుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. వీరయ్యతో పార్టీపరంగా, వ్యక్తిగతంగా తనకున్న అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుని తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పార్టీ మంచి నాయకుడ్ని కోల్పోయిందని, నీతి, నిజాయితీలకు నిలువెత్తు నిదర్శనంగా పార్టీ అధిష్ఠానం ఆదేశాలే శిరోధార్యంగా పనిచేసిన పీరయ్య పార్టీలో తనలాంటి వారెందరికో స్ఫూర్తిమంతంగా నిలిచారని కొనియాడారు.

## స్వచ్ఛ గుంటూరు మీ బాధ్యత .. మీ సమస్యలు నా బాధ్యత

- ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్‌ను కలిసిన పారిశుద్ధ్య కార్మికులు
- నివాస ప్రాంతాలకు దగ్గరగా డ్యూటీలు కేటాయించాలని విజ్ఞప్తి
- వెంటనే కమిషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని తూర్పు ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్ ఇంటి వద్దకు శనివారం ఉదయాన్నే వేకువ కిరణాలు వచ్చీరాకముందే పారిశుధ్య కార్మికులు క్యూకట్టారు. వీరు వచ్చారని తెలిసీతెలియగానే ఎమ్మెల్యే నసీర్ వారి వద్దకు వచ్చి నమస్కరించి అందరినీ పలకరించారు. దీంతో "అయ్యా మేము ఉంటున్న ప్రాంతానికి, పని చేసే ప్రాంతానికి చాలా దూరం ఉంటుంది. టైముకు వెళ్ళి రావడానికి ఇబ్బందిగా ఉంది. వచ్చే డబ్బుల్లో ఆటోలకే కొంత పోతుంది. మేము ఉండే ప్రాంతంలోనే పని చేసేట్టు చూడండయ్యా' అంటూ రెండు చేతులు జోడించి కార్మికులు ఎమ్మెల్యేను వేడుకున్నారు. సమస్యను సావధానంగా ఆలకించిన ఎమ్మెల్యే కమిషనర్‌తోపాటు సీఎంహెచ్‌వోకు ఫోన్ కలిపారు. పారిశుధ్య కార్మికుల ఆధార్ కార్డులను పరిశీలించి, వారు నివాసం ఉండే ప్రాంతాలకు దగ్గరగా డ్యూటీలు కేటాయించాలని సూచించారు. ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ... ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, గుంటూరును స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరులో పారిశుధ్య కార్మికులకు అవసరమైన పుష్ కార్టులు, డస్ట్ బిన్లు వంటి సామగ్రి సమకూర్చామని, పీఎఫ్ వంటి సమస్యలను పరిష్కరించామని తెలిపారు. కార్మికుల భద్రత, శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దీంతో కార్మికులు సంతోషంగా వెనుదిరిగారు.

## కళాశాల విద్యార్థులే కోళ్లఫాం నిర్వహకులుగా !



విజయవాడ (చైతన్యరథం): తరగతి గదుల్లో కూర్చుని పాఠాలు వినాల్సిన విద్యార్థులు బర్డ్ ఫ్లూతో కోళ్ళు చనిపోతున్నా.. కోళ్లవద్ద ఎందుకున్నారో తెలుసా..! వీరంతా కొత్తగా సహజ సిద్ధ నాటుకోళ్ల పెంపకాన్ని చేపట్టారు. వ్యవస్థాపకులుగా ఎదగడానికిగానూ ప్రాక్టికల్, థీరిటికల్ పద్ధతులు నేర్చుకోవడానికి విజయవాడ మారిస్టెల్లా కళాశాల అగ్రికల్చర్ డిగ్రీ చదివే విద్యార్థులు కొత్తగా నాటుకోళ్ల పెంపకాన్ని చేపట్టారు. కళాశాలలో విద్యార్థులే ఓ షెడ్డును నిర్మించి అందులో నాటు, కడక్నాథ్ కోళ్లను పెంచుతున్నారు. యాంటిబయాటిక్స్ వాడకుండా అజొల్లా, జొన్న, చిరుధాన్యాలతో ఐరన్, ప్రొటీన్ తదితర పోషకాలు అత్యధికంగా ఉండే మాంసం కోళ్ల ఉత్పత్తే ధ్యేయంగా వీరు పౌల్ట్రీ ఫాం నడుపుతున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో కాకుండా ఇతరత్రా రంగాల్లోకూడా విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన కళాశాలలోనే కల్పిస్తున్నారు.

## ఎన్టీపీఎస్‌లో భారీ ప్రమాదం... ఒకరు మృతి



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): ఎన్టీపీఎస్‌లో భారీ ప్రమాదం జరిగింది. అధికారుల నిర్లక్ష్యంతో ఒకరు మృతి చెందగా... ఒకరు పరిస్థితి విషమంగా ఉంది. స్టేజ్ 5 డీఎం వాటర్ వాటర్ ప్లాంట్ టాంక్‌లో పెయింట్ వేస్తుండగా ఊపిరాడక కార్మికుడు చనిపోయాడు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని కార్మికులు చెబుతున్నారు. గాయపడ్డ కార్మికుడిని ఆస్పత్రికి తరలించారు.

## కనిపించిన నెలవంక... నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు



ముస్లింలు అత్యంత ముఖ్యమైన పండుగగా చెప్పుకునే రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానుంది.శు క్రవారం రోజున నెలవంక కనిపిస్తాదని శనివారం నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయని అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ దేశ వ్యాప్తంగా ఏ ప్రాంతంలోనూ నెలవంక కనిపించలేదు. తాజాగా శనివారం నెలవంక దర్శనం ఇవ్వడంతో ముస్లింలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో నేటి నుంచి దేశ వ్యాప్తంగా రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. రంజాన్ పండుగ కోసం ప్రభుత్వాలు పకడ్బంధీ ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభమవతోంది. నేటి సాయంత్రం తరావీహ్ ప్రార్థనలు ప్రారంభమవుతాయి, మార్చి 1 నుండి ఉపవాసం (రోజా) ప్రారంభమవుతుంది. ఈ నెల పొడవునా, ముస్లిం సమాజం ఉపవాసం, ప్రార్థనలు, దానధర్మాలను పాటిస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ, అత్యంత పవిత్రమైన నెల అయిన రంజాన్, తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండటం ద్వారా తమ భక్తిని చాటుకుంటారు. రంజాన్ చివరిలో నెలవంక కనిపించిన తర్వాత ఈద్-ఉల్-ఫితర్ పండుగ జరుపుకుంటారు. ఈ నెలను మూడు ఆశ్రమాలుగా విభజించారు – ఒక్కొక్కటి పది రోజులు ఉంటుంది. మొదటి ఆశ్రమం దయ (రెహ్మత్) ను సూచిస్తుంది, రెండవది క్షమాపణ (మగ్ఫిరత్) పై దృష్టి పెడుతుంది. ఇక మూడవది నరకం నుండి మోక్షాన్ని (నజాత్) నొక్కి చెబుతుంది. "రంజాన్ ఆధ్యాత్మిక ప్రతిబింబం, క్రమశిక్షణ, అవసరమైన వారికి సహాయం చేయడానికి ఒక సమయం" అని స్థానిక మతాధికారి ఒకరు అన్నారు. రంజాన్ సందర్భంగా, ముస్లింలు రాత్రిపూట ఐదుసార్లు రోజువారీ ప్రార్థనలు చేస్తారు, అంతేకాకుండా తరావీహ్ ప్రార్థనలు కూడా చేస్తారు. ఈ నెలలో ఆరాధనకు ప్రతిఫలం అనేక రెట్లు పెరుగుతుందని నమ్ముతారు. తెల్లవారుజామున భోజనం (సెహ్రీ) మరియు సాయంత్రం భోజనం (ఇఫ్తార్) సమయాలు షెడ్యూల్ చేయబడ్డాయి, మార్చి 1న సెహ్రీ ఉదయం 4:47 గంటలకు, ఇఫ్తార్ సాయంత్రం 5:54 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ నెల అంతా సమయాలు క్రమంగా మారుతాయి.

# ఆహా ఒకటో తారీఖు .. పెన్షన్ తెచ్చిన పండుగ రోజు

## తొలికోడి కూయక ముందే .. పలుకరించిన పెన్షన్.. నెల్లూరులో పంపిణీ చేసిన మంత్రి నారాయణ ఉరకలేస్తూ పంపిణీ, ఉత్సాహంగా స్వీకరణ



నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా ఒకటో తారీఖు పేదల ఇళ్లల్లో పండుగ రోజుగా మారిందని మంత్రి నారాయణ అన్నారు. ఇతరత్రా ఏ పండుగకు లేని ప్రాముఖ్యత సంతరించుకుంటోందన్నారు. నగరంలోని 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో శనివారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీఖున ఉదయం ఆరు గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీకు 68 లక్షలు మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. సీఎం ఆదేశాల మేరకు 99 శాతం పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు.గతంలో వైసీపీ ప్రభుత్వం పింఛన్ల కోసం వృద్ధులను మహిళలను వికలాంగులను సచివాలయాలు చుట్టూ తిప్పుకునేదన్నారు. ఆ క్రమంలో కొందరు మరణించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. అదే పింఛన్ల కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి విజయవంతంగా పంపిణీ పూర్తి చేస్తున్నామన్నారు.చంద్రబాబు లాంటి అపార అనుభవం ఉన్న నాయకునికి జగన్ వంటి అనుభవం లేని నాయకులకి చాలా తేడా ఉందన్నారు. నిన్నటి బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటీ పూర్తి చేస్తున్నామని, ముఖ్యమంత్రి



చంద్రబాబు పింఛన్ల పంపిణీ విషయంలో ఎన్నికల ముందు చెప్పిన విధంగా బకాయిలతో సహా మొదటి నెలలోనే పింఛన్లను అందించామన్నారు. చెప్పిన మాట ప్రకారం సామాజిక పింఛన్లను 4000 అలాగే వికలాంగులకు 6000 బెడ్ పై ఉన్న పేషంట్లకు 15000 చొప్పున పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్ల విషయంలో జగన్మోహన్ రెడ్డి నిరుపేదల కడుపు కొట్టాడన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ఉదయాన్నే కూలి పనులు వారికోసం 204 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి 2, 25000మందికి కేవలం 5రూ కే కడుపునిండా భోజనం అందిస్తున్నామన్నారు.వాటిని జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు.ఎన్డీఏ ప్రభుత్వం రాగానే తిరిగి అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా పునరుద్ధరించామని చెప్పారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లు, రైతు భరోసా కింద రైతులకు 20,000 అందించడం జరిగిందన్నారు.త్వరలో తల్లికి వందనం



తో ప్రతి విద్యార్థికి 15 వేలు అందించమన్నామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు వాటన్నిటిని అధిగమించి ఒక్కొక్కటిగా హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలకు ప్రజలు కట్టే పనులను ఇకపై ఆయా మున్సిపాలిటీలకే ఖర్చు చేసే విధంగా ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.గత ప్రభుత్వం మున్సిపాలిటీకి ప్రజలు చెల్లించే ఇంటి పన్నులు కొళాయి పనులు ఇతర పనులను సిఎఫ్ఎంఎస్ లోకి తీసుకువెళ్లి దారి మళ్ళించి ఇస్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి అందించాలని సంకల్పించామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అవసరాలను గుర్తించి వారి బాగోగులు చూస్తున్నామని మంత్రి నారాయణ వివరించారు జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, తహసీన్ స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక కార్పొరేటర్లు, ఇతర అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్ నగదును అందజేశారు .మంత్రి స్థానిక ప్రజలతో మమేకమవుతూ, వారు తెలిపిన సమస్యలకు అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం చూపారు.

### తొలికోడి కూయకుండానే

జిల్లాలోనే తెల్లవారుజామున 6:45 గంటలకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, సచివాలయ సెక్రెటరీ రమేష్, బిఎల్ఓ అనూష, సుమన్, ఆలీ మొట్టమొదట పెన్షన్ ఇచ్చారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు చేపట్టిన కార్యక్రమంలో ధర్మవరం సుబ్బారావుతోపాటు బూత్ ఇంచార్జ్‌లు కలవకుంట భాస్కర్, కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, వీరమల్లు చంద్ర, మధు చిలక పార్టీ, రంగన్న లోకేష్, జనసేన కిషోర్ , ఆర్కాట్ శ్రీనివాసులు, రాధాకృష్ణ, నాగలక్ష్మి, ప్రసాద్, సునీత, చైతన్య, విజయలక్ష్మి ఇతరులు పాల్గొన్నారు

### రైల్వేకోడూరులో....



**రైల్వేకోడూరు:** మండలంలోని కె.బుడుగుంటపల్లి గ్రామంలో కుడా చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కె బుడుగుంట పల్లి గ్రామానికి విచ్చేసిన ముక్కా రూపానంద రెడ్డికి ఘన నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అవ్వ తాతలకు వికలాంగులకు అండగా కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా... అధిగమించి సామాజిక పెన్షన్ ఒకటవ తారీఖున అందిస్తోందన్నారు.

### దర్శిలో ...

**దర్శి:** మండలం, కొత్తపల్లి గ్రామంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మండల ఎంపీడీవో క్రిష్ణమూర్తి,



దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు గొర్రె సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామ రహదారి అభివృద్ధి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను నిలిపివేయకుండా, ప్రతి హామీని అమలు చేసేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణను, యువ నాయకులు ఐ.టి, పరిశ్రమల మంత్రివర్యులు నారా లోకేష్‌ను ప్రశంసించారు. పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### కనిగిరిలో

**కనిగిరి:** పామూరు మండలం, కోడిగుంపల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఫించన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశం లేదని దైవ కార్యక్రమం కోసం వచ్చిన తనకు ఈ కార్యక్రమంలో పాల్గనే అవకాశం కల్పించిన కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డికి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు, టీడీపీ శాశ్వత సభ్యులు కొప్పల్లి సురేష్ గ్రామ సర్పంచ్ పునుగుపాటి మాల్యాద్రి, బూత్ ఇంచార్జ్ కొప్పల్లి రాజా సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి

కావలి, (చైతన్యరథం): కావలి మండలం గౌరవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు అధికారులు, గ్రామస్తులు, రైతులు. ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. రైతు నుండి రైస్ మిల్లర్ దాకా అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. మనీ స్కీం మాదిరిగా కాకినాడ, మచిలీపట్నం, మిల్లర్లు వద్ద తోలించుకుని నగదు



ఎగ్గొడుతున్నారన్నారు. దళారులను నమ్మొద్దని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్మకాలు జరపాలని రైతులకు పిలుపునిచ్చారు. రైస్ మిల్లర్ దగ్గర సరైన పత్రం తీసుకుంటేనే ధాన్యం ప్రభుత్వానికి చేరినట్లుగా గుర్తించాలని వివరించారు. వారం రోజుల్లో నగదు రైతుల ఎకౌంటుకు రావాలంటే ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతు దేశానికి వెన్నెముక అన్నారు. కావలి నియోజక వర్గంలో రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కావలి టీడీపీ కార్యాలయంలో రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ అవసరం వచ్చినా న్యాయం చేయడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నానని వెల్లడించారు.

# మాల్యాద్రి స్వామి సన్నిధిలో విజయనగరం ఎంపీ కలిశెట్టి

కందుకూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని శ్రీ మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడ ందర్శించికున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం(కూటమి) ఏర్పాటు జరిగేలా ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ం ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్‌లకు ఆరోగ్యాన్ని, శక్తిని ప్రసాదించాలని,రాష్ట్ర ప్రజలు, విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ప్రజలు క్షేమంగా ఉండాలని, అభివృద్ధి చెందేలా దీవెనలు అందించాలని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకున్నారు. అనంతరం ఆయన కనిగిరి నియోజకవర్గంలో పెన్షన్లు పంపిణీ చేశారు.

# ప్రగతి సాధకులకు ప్రోత్సాహం

## అభినందించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్, రామలింగాపురంలో సీసీ రోడ్డు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే 4 కోట్ల 37 లక్షల రూపాయలు 19వ డివిజన్ అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. చెప్పిన పనిని చెప్పిన తేదీ లోపల పూర్తి చేయించి, పూర్తీ స్థాయిలో ఈ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కార్పొరేటర్ జ్యోతి ప్రియ, 19వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మదన్ కుమార్ రెడ్డిని, డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు. పై కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, సినీ నిర్మాత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు జానా శివయ్య, డిష్ రమేష్, దార్ల వెంకటేశ్వర్లు, జల్లి కుమార్, కోరేం వెంకటేశ్వర్లు, కాయల మధు, రమేష్, కిరణ్, కరుణాకర్, జనసేన నాయకులు కాకు మురళి, బీజేపీ నాయకులు శ్రీనివాసులు, మదన్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె వారింటికి హెూం మంత్రి అనిత

## ఆడపడుచులా ఆదరించారు... ఆపై నియోజకవర్గ పనులన్నీ నెరవేర్చుకున్న మాజీమంత్రి పల్లె, ఎమ్మెల్యే సింధూరరెడ్డి





అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం నగర శివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డులోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి రాష్ట్ర హెూంమంత్రి వంగల పూడి అనిత, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మర్యాదపూర్వకంగా వెళ్లారు. మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన హెూంమంత్రి అనితా కు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి దంపతులు పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. పల్లె నివాసంలో హెూంమంత్రి అనితాకు తే నీటి విందును ఏర్పాటు చేశారు. అక్కడికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులను ,మండల కన్వీనర్లు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హెూంమంత్రి అనితా కు ప్రత్యేకంగా పరిచయం చేశారు. తొలిసారిగా నివాసానికి విచ్చేసిన హెూంమంత్రికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పసుపు ,కుంకుమ ,చీరను బహుకరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో నూతన పోలీస్ స్టేషన్లు, పోలీస్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెూమంత్రి అనిత దృష్టికి తీసుకువచ్చారు. పుట్టపర్తి సబ్ డివిజన్ లో ఎస్ఐ లకు వాహనాలు లేవని, వారికి నూతన వాహనాలు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గ పోలీస్ సమస్యల పరిష్కారానికి తప్పకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి హెూమంత్రి అనితా హామీ ఇచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నూతన పోలీస్ స్టేషన్లు మంజూరు చేస్తామని, సిబ్బంది కొరత తీరుస్తామని హెూంమంత్రి తెలిపారు. అనంతరం పల్లె కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించి వారితో గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుమారుడు వియాన్, వన్స్ అందించిన చాక్లెట్ గిఫ్ట్ లను హెూమంత్రి అనితా కు అందజేశారు. ఆ చిన్నారులను హెూమంత్రి దగ్గరికి తీసుకొని ముద్దాడారు. మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి నివాసాన్ని చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు.



# పండగలా పెన్షన్ల పంపిణీ

## స్వయంగా అందజేసిన ఎంపీ బీకే

హిందూపురం, (చైతన్యరథం): పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం చొండూరు వాండ్ల పల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ అందజేయడంలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబునాయుడు సాధారణ పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి 6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి రూ.15 వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటో తేదీన ఉదయమే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం అయితే, ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు మరియు ఈ కార్యక్రమంలో, కమ్మవారి పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షలకు అద్దం పట్టిన కేటాయింపులు

## వ్యవసాయానికి, బీసీలకు పెద్దపీట బడ్జెట్‌పై మ్మెల్యే పరిటాల సునీత స్పందన హంద్రీ-నీవాకు భారీ గా నిధులు కేటాయింపుపై హర్షం

రాప్తాడు, (చైతన్యరథం): రాష్ట ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూ ప్రజలు కోరుకున్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని రూపొందించిన బడ్జెట్‌గా ఆమె అభివర్ణించారు. ప్రతిపక్షాలు నిన్నటి వరకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎక్కడా అంటూ ప్రశ్నించారని, వారి నోళ్లు మూయించే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రంలో కీలకంగా ఉన్న వ్యవసాయానికి పెద్ద పీట వేయడం హర్షణీయమన్నారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టడం వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ఐదేళ్లుగా బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అసలు రుణాలు ఎలా ఉన్నాయో కూడా బీసీలు చూడలేదన్నారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునఃప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి కార్యక్రమాలకు, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు చేస్తూనే.. పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు చేశారన్నారు. హంద్రీ-నీవాకు 3వేల 2వందల కోట్ల రూపాయలు కేటాయించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే పేరూరు జలాశయానికి నీరందించే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు కూడా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని పరిటాల సునీత స్పష్టం చేశారు.



# ప్రజా వినతులకు సత్వరమే పరిష్కారం

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): ప్రజలు ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తానని మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో పెనుకొండ మండలంలోని గుట్టురు, మునిమడుగు , దుద్దేబండ, వెంకటగిరి పాళ్యం, ఎర్రమంచి పంచాయతీల నుండి ప్రజాసమస్యలపై అర్జీలు స్వీకరించారు. అర్జీల్లో అత్యధికంగా భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌లు, తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరగా త్వరలోనే ప్రభుత్వం నుండి మార్గ దర్శకాలు రానున్నాయని అర్హులయిన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబందిత శాఖల అధికారులకు బదలాయించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. అనధికారిక లేఔట్లు వేస్తే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంజీవయ్య, ఆర్డీవో ఆనందరావు, ఎమ్మార్వో ఎంపీడీవో పలు శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ధర్మవరంలో 35 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్

## మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి స్థలాన్ని పరిశీలించిన అధికారులు నెరవేరుస్తున్న ఎన్నికల హామీ

ధర్మవరం, (చైతన్యరథం): ధర్మవరంలో 35 కోట్ల రూపాయలతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో హ్యాండ్లూమ్ జేడీ రాజారావు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్డీఓ మహేష్, ఎమ్మార్వో నటరాజ్, ఇతర అధికారులు కలిసి శనివారం స్థల పరిశీలన చేసి ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రణాళికలను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ధర్మవరానికి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తానని హామీఇచ్చిన మంత్రి ప్రస్తుతం ఆ హామీ నెరవేర్చే విధంగా అడుగులు వేస్తున్నారు. గత జూలై నెలలో క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలసి ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధి కోసం మెగా క్లస్టర్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో హ్యాండ్లూమ్ జేడీ స్థల పరిశీలనకు ధర్మవరానికి రావడంతో నేతన్నల కలలు త్వరలోనే సాకారమవనున్నాయి. ఈ సందర్భంగా ఇన్చార్జి హరీష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా హ్యాండ్లూమ్ పరిశ్రమకు పునరుద్ధరణ, మరింత అభివృద్ధి సాధన లక్ష్యంగా పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రాజెక్ట్ ద్వారా, స్థానిక కూలీలకు శ్రమావకాశాలు పెరిగే అవకాశం ఉన్నదని, అలాగే దేశ వ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా హ్యాండ్లూమ్ ఉత్పత్తుల మార్కెట్‌ను పెంపొందించడమే లక్ష్యం అని తెలిపారు. ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు మంచి ప్రోత్సాహం లభించనుందని ఆయన అన్నారు. ఈ క్లస్టర్ నిర్మాణం పూర్తయిన తరువాత, ధర్మవరం ప్రాంతం హ్యాండ్లూమ్ పరిశ్రమలో దేశంలోనే కీలకమైన హబ్‌గా మారనుందని చెప్పారు.



# విలువలు కాపాడేలా విధులు నిర్వహించండి

## కొత్త ఎస్సైలకు జడ్పీ చైర్‌పర్సన్ పిలుపు

అనంతపురము, (చైతన్యరథం): పోలీస్ శిక్షణ కళాశాల నందు శిక్షణ పూర్తి చేసుకున్న 300 మంది సివిల్ యస్.ఐ లు, 94 మంది ఏపిఎస్పీ యస్.ఐ లు మరియు 1 ఏఆర్ యస్.ఐ గా మొత్తం 395 మంది యస్.ఐ ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమములో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్, చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకుని సమాజంలోకి వెళుతున్న పోలీసు అధికారులు రాజ్యాంగం బద్ధంగా, రాజ్యాంగ విలువలు, ప్రజా పరిరక్షణ ధ్యేయంగా నిష్పక్షపాతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి డీజీపీ జిల్లాలోని ఎమ్మెల్యేలు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, నగర మేయరు, అనంతపురము రేంజ్ డీఐజీ ఉమ్మడి జిల్లాల ఎస్పీలు లు, పీటీసీ ప్రిన్సిపాల్, పోలీసు శాఖ సిబ్బంది పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న భారత్

**- ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్‌లో ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ: ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును సృష్టిస్తోందని చెప్పారు. భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్ -2025లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు.

ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభమేళా గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, నదీతీరాల వెంబడి ఏర్పాటైన ఒక తాత్కాలిక (టెంట్) నగరంలో కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని, మహాకుంభమేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు.

భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం సహ ఆతిథ్య దేశంగా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్, గ్లోబల్ డిప్లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు.

సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మారిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మిల్లెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు మూడోసారి పట్టం కట్టడం వారికి తమపై ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తోందని సంతోషం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న కొత్త గ్లోబల్ న్యూస్ (చీవషంశ ఔశీతీశ్రీస) ఛానల్ దేశం సాధించిన విజయాలను.. స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని విదేశాలకు తెలియజేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అనేక ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కాలంచెల్లిన అనేక చట్టాను రద్దు చేసి.. కొత్త వాటిని రూపొందించామని తెలిపారు.

# రోడ్ల దిగ్బంధనాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు

- **డ్రగ్స్ మాఫియాను అంతమొందించాలి**
- **మణిపూర్‌లో శాంతి,భద్రలపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా సమీక్ష**

న్యూఢిల్లీ: జాతుల మధ్య వైరంతో రెండేళ్లుగా అట్టుడుకుతున్న మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితిపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా శనివారంనాడు సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న మణిపూర్‌లో భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. మార్చి 8వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లోనూ ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలకు సాగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను అమిత్‌షా ఆదేశించారు. ప్రజల రాకపోకలను అడ్డుకోవడం, రోడ్ల దిగ్బంధనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



మణిపూర్ అంతర్జాతీయ సరిహద్దు వెంబటి డిజిగ్నేటెడ్ ఎంట్రీ పాయింట్లకు ఇరువైపులా ఫెన్సింగ్ వర్క్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, మాదకద్రవ్యాల బెడద లేని రాష్ట్రంగా మణిపూర్‌ను తీర్చిదిద్దాలని, డ్రగ్ ట్రేడ్ నెట్‌వర్క్‌ను సమూలంగా నిర్మూలించాలని హెూం మంత్రి ఆదేశాలు ఇచ్చారు. నార్త్ ఎవెన్యూలో మధ్యాహ్నం 11 గంటలకు జరిగిన ఈ కీలక సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా,ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు హాజరయ్యారు.మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం అక్కడి పరిస్థితులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరగడం ఇదే మొదటిసారి.

మణిపూర్‌లో 2023 మేలో మెయితీ,కుకీ జాతుల మధ్యతలెత్తిన ఘర్షణలు తీవ్రమైన హింసాకాండకు దారితీయడంతో సుమారు 200మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ఇటీవల రాజీనామా చేయడంతో ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. శాంతిని నెలకొల్పే చర్యల్లో భాగంగా ప్రజలు తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు,పేలుడు పదార్థాలను వారం రోజుల్లోగా అప్పగించాలని గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఫిబ్రవరి 20న విజ్ఞప్తిచేశారు. వారం రోజుల వ్యవధిలో 300కు పైగా ఆయుధాలను ప్రజలు అప్పగించినట్లు తెలుస్తోంది.

# ఉత్తరాఖండ్ ఘటనలో నలుగురు మృతి

**- కొనసాగుతున్న సహాయక చర్యలు**

చమోలి: రోడ్లపై మంచు మేటలను తొలగించే పనుల్లో ఉండగా భారీగా మంచు చరియలు విరిగిపడి వాటికింద చిక్కుకుపోయిన కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.మంచు చరియల కింద చిక్కుకున్న 55 మందిలో 48 మందిని ఆర్మీ బయటకు తీసుకొచ్చింది.వారిలో గాయపడ్డ కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్లో జోషిమఠ్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు భారత ఆర్మీ తెలిపింది. చికిత్స పొందుతూ వీరిలో నలుగురు మృత్యువాత పడ్డారు.

ఉత్తరాఖండ్‌లో బద్రీనాథ్ క్షేత్రానికి సమీపంలో చమోలీ జిల్లాలోని మనా గ్రామం వద్ద శుక్రవారం మంచు చరియలు విరిగిపడిన ఘటన చోటుచేసుకుంది. ఇది భారత్-టిబెట్ సరిహద్దులో మన దేశానికి చెందిన చివరి గ్రామం. జాతీయరహదారిపై భారీగా పేరుకుపోయిన మంచుమేటలను సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌ఎ) సిబ్బంది తొలగిస్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రదేశం సముద్ర మట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో ఉంది. మంచుతో కూడిన వర్షం దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు, మంచు చరియలు కింద చిక్కుకున్న మిగిలిన వారిని రక్షించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

కాగా, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి మాట్లాడుతూ, మొత్తం 48 మందిని సహాయక బృందాలు బయటకు తీసుకొచ్చాయని తెలిపారు. మంచు చరియల కింద గల్లంతయిన ఏడుగురిని కనిపెట్టే చర్యలు చురుగ్గా సాగుతున్నట్టు తెలిపారు. తీవ్రంగా మంచు పడుతుండటంతో సహాయక కార్యక్రమాలకు అవాంతరాలు తలెత్తుతున్నాయని చెప్పారు. ధారాపాతంగా కురుస్తున్న మంచుతో ఐదు బ్లాక్‌లలో విద్యుత్, ఇంటర్నెట్ సర్వీసులకు అంతరాయం ఏర్పడిందని, సాధ్యమైనంత త్వరగా వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. సహాయక చర్యలకు 200 మంది సిబ్బందిని మోహరించామని, గాయపడిన 23 మంది కార్మికులను చికిత్స కోసం జోషిమఠ్ తరలించామని చెప్పారు. కొందరు తీవ్రంగా గాయపడగా, దాదాపు అందరి పరిస్థితి నిలకడగా ఉందని వివరించారు. సహాయక కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఉదయం సమీక్షించారని, ఎలాంటి సాయమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారని తెలిపారు.



ఏటా శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడటం సాధారణమే. ఈ చరియలు 5 సెకన్ల కాలంలోనే గంటకు 80మైళ్ల వేగంతో కిందకు జారుకుంటాయి. ఇలాంటి ఘటనల్లో 2.3 లక్షల ఘనపు మీటర్ల వరకూ మంచు విడుదలవుతూ ఉంటుంది. అంటే 20ఫుట్‌బాల్ మైదానాల్లో 3మీటర్ల మందంవరకూ కప్పిన హిమంతో సమానం.

### 15 ఏళ్లు దాటిన వాహనాలకు

# బంకుల్లో ఇంధనం బంద్

**- ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ: కాలుష్య కారక వాహనాలపై ఢిల్లీ ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈసందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్లు ఏర్పాటు చేస్తాం. 15ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇందనం నింపబోరని మంత్రి వెల్లడించా రు.ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు,హెూటళ్లు,వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్ జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.



ప్రతిఏటా శీతాకాలం సమయంలో ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది.వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసివేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని ఢిల్లీలోని కొత్త ప్రభుత్వం సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

# ఇంటి ఆవరణలోకి చిరుత

**- కుక్కను నోట కరుచుకుని పరుగులు**

తుముకూరు: కర్ణాటకలోని తుమకూరులో ఓ చిరుతపులి.. జనావాసాల్లోకి రావడం కలకలం రేపింది. ఓ ఇంటి ఆవరణలోకి ప్రవేశించిన చిరుత.. అక్కడ నిద్రిస్తున్న కుక్కను అమాంతం నోట కరుచుకొని పరుగులు తీసింది. ఈ దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో చిరుత సంచరిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రిళ్లు బయటకు వచ్చేందుకు వణికిపోతున్నారు. చిరుతను బంధించాలని అటవీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పోక్సో కేసుపై వివాదాస్పద వ్యాఖ్యలు

**తమిళనాడులో జిల్లా కలెక్టర్ బదిలీ**

తిరుచ్చి: తమిళనాడులోని మైలాడుదురై జిల్లా సీర్గాళిలో గతనెల 24న అంగన్వాడీ కేంద్రానికి వెళ్లిన మూడున్నరేళ్ల చిన్నారిపై 16 ఏళ్ల బాలుడు లైంగిక వేధింపులకు పాల్పడి, తీవ్రంగా గాయపరిచాడు. ఈ పోక్సో కేసుపై జిల్లా కలెక్టరు మహాభారతి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో ఈరోడ్ కార్పొరేషన్ కమిషనర్ హెచ్‌ఎస్ శ్రీకాంత్‌ను నూతన కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బాలల భద్రతపై నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు మహాభారతి.. మూడేళ్ల బాలికపై అత్యాచారం కేసును ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటువంటి కేసుల్లో అధికారులు రెండువైపులా ఆలోచించాలని అన్నారు. బాలిక అతడిపై ఉమ్మేయడంతోనే ఆగ్రహానికి గురై లైంగిక వేధింపులకు గురిచేసి తీవ్రంగా గాయపరిచాడని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో దుమారం రేగింది. కలెక్టర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై పేర్కొన్నారు. ఆదర్శవంతమైన స్థానంలో ఉన్నవారు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. డీఎంకే ఎంపీ కనిమొళి కూడా కలెక్టర్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో ప్రభుత్వం బదిలీ వేటు వేసింది.

# ఉక్రెయిన్ ఆవేదన వినండి

## సామాజిక మాధ్యమంలో జెలెన్ స్కీ పోస్ట్

అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జెలెన్ స్కీల మధ్య మీడియా ఎదుటే వాగ్వాదం నెలకొనడంతో అగ్రరాజ్యంతో ఖనిజాల తవ్వకం ఒప్పందం చేసుకోకుండానే జెలెన్ స్కీ వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో ఆయన తన దేశ ప్రజలను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అందులో ఉక్రెయిన్ ఆవేదనను వినాలని ప్రపంచ దేశాలను కోరారు. తమ గళాన్ని వినడం,మర్చిపోవద్దన్నారు. ఉక్రెయిన్‌లోని ప్రజలు తాము ఒంటరి కాదని గుర్తించుకోవడం ముఖ్యమన్నారు. తమ ఆలోచనలు, ఆస క్తులను ప్రతిదేశం గుర్తిస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. శుక్రవారం ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్‌నకు, జెలెన్ స్కీకి మధ్య జరిగిన ఘర్షణతో యూఎస్- ఐరోపా దేశాల సంబంధాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ చర్చపై ఐరోపా సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల అధినేతలు సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. కీవ్ ఒంటరి కాదంటూ జెలెన్ స్కీకి అండగా నిలిచారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సహా పలువురు దేశాధినేతలు అమెరికా తీరును తప్పుబడుతూ పోస్టులు పెట్టారు. యూరోపియన్ దేశాలు అందిస్తున్న సంఘీభావానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరుపేరునా కృతజ్ఞతలు. తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మధ్య మీడియా ఎదుటే మాటల యుద్ధం చోటు చేసుకుంది. 'మాతో ఒప్పందం కుదుర్చుకుంటే సరే.. లేదంటే మీ దారి మీరు చూసుకోండి' అని ట్రంప్ జెలెన్ స్కీకి తెగేసి చెప్పారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు ట్రంప్‌ను ఒత్తిడి చేశారు. దీంతో అమెరికా అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే వారి మధ్య వాగ్వాదం నెలకొనడంతో జెలెన్‌స్కీ సమావేశంనుంచి బయటకు వెళ్లిపోయారు.



# మస్క్.. మళ్లీ తండ్రయ్యాడు




ప్రపంచ కుబేరుడు, డోజ్ సారథి ఎలాన్ మస్క్ మరోసారి తండ్రి అయ్యారు. ఆయన సహజీవన భాగస్వామి న్యూరోలింక్ ఎగ్జిక్యూటివ్ షివోన్ జిలిస్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. తమ బిడ్డకు సెల్డాన్ లైకుర్గస్ అని పేరు పెట్టినట్టు తెలిపారు. 'ఎలాన్తో మాట్లాడాను. మా కుమారుడు సెల్డాన్ లైకుర్గస్ గురించి ప్రపంచానికి స్వయంగా తెలియజేయాలని నిర్ణయించుకున్నాం' అని షివోన్ రాసుకొచ్చారు. తమ మూడో బిడ్డ ఆర్కాడియా పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు తెలిపారు. కాగా, ఈ పోస్టుకు హార్ట్ సింబల్తో మస్క్ రిప్లై ఇచ్చారు. ఇప్పటివరకు మస్క్‌కు 12మంది సంతానం. మొదటి భార్య జస్టిన్‌కు జన్మించిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందింది. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ పద్ధతిలో ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. 2008లో వారిద్దరూ విడిపోయారు. తర్వాత బ్రిటన్ నటి తాలులాహ్ రిలేను మస్క్ వివాహమాడారు. అయితే వారికి సంతానం లేదు. అనంతరం కెనడియన్ గాయని గ్రిమ్‌తో సంబంధం నెరిపారు. వారికి ముగ్గురు పిల్లలు. అనంతరం తన ప్రతిష్ఠాత్మక సంస్థ బ్రెయిన్ టెక్నాలజీ స్టార్టప్ న్యూరాలింక్‌లో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న జిలిస్‌తో సహజీవనం చేస్తున్నారు. వీరికి ఇప్పటికే ముగ్గురు పిల్లలుండగా.. తాజాగా ఈ జంట నాలుగో బిడ్డకు జన్మనిచ్చింది.

ఇదిలాఉండగా.. ఇటీవల తన బిడ్డకు తండ్రి మస్క్ అంటూ రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఐదు నెలల క్రితమే తానో బిడ్డకు జన్మనిచ్చానని అయితే గోప్యత, భద్రతా కారణాలవల్ల ఈ విషయం బహిర్గతం చేయలేదని ఆమె తెలిపారు. దీనిపై ఇప్పటివరకు మస్క్ ఎలాంటి స్పష్టమైన ప్రకటనా చేయలేదు. ఒకవేళ ఈ బిడ్డకు కూడా మస్క్ తండ్రి అని తేలితే.. ఇప్పటివరకు ఆయనకు 14మంది సంతానం ఉన్నట్లవుతుంది.

# ఒప్పందం కుదుర్చుకుంటారా లేదా?

- జెలెన్ స్కీపై డొనాల్డ్ ట్రంప్ సీరియస్
- మీ తీరు శాంతికి ఒప్పుకునేలా లేదు...
- మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసేలా ఉంది
- వాడి వేడిగా భేటీ.. అర్ధంతరంగా ముగిసిన చర్చ
- పుతిన్‌ను ఉగ్రవాదితో పోల్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మాతో ఒప్పందం కుదుర్చుకుంటే సరే.. లేదంటే మీ దారి మీరు చూసుకోండి' అని తెగేసి చెప్పారు. రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్ స్కీ శుక్రవారం శ్వేతసౌధానికి వచ్చారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ట్రంప్, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌కు ఇది ఆగ్రహం తెప్పించింది. ముప్పావుగంటసేపు సాగిన భేటీలో చివరి 10 నిమిషాలు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో.. ఇన్నాళ్లుగా సాయపడుతూ వస్తున్న దేశంతో మాట్లాడే పద్ధతి ఇది కాదని, ఇది అవమానకరంగా ఉందని ట్రంప్ ఖండించారు. ఇలాగైతే లాభం లేదని చెప్పేశారు. 'మీరు చాలా ధైర్యవంతులు. కానీ మీరు మాతో ఒప్పందం కుదుర్చుకోవాలి. లేదంటే మేం తప్పుకొంటాం. అప్పుడు మీరొక్కరే పోరాడుకోవాలి. ఇంతకుమించి మీకు మార్గం లేదు. మాతో లావాదేవీకి ఇది సరైన పద్ధతి కాదు. ఏమాత్రం కృతజ్ఞత లేకుండా, అమర్యాదగా మీరు ప్రవర్తిస్తున్నారు. ఇదేం బాగోలేదు. డిమాండ్ చేసే పరిస్థితుల్లో మీరేం లేరు' అని జెలెన్ స్కీ వైపు వేలెత్తి చూపిస్తూ ట్రంప్ కోపంగా చెప్పారు. జెలెన్స్ స్కీ ఏదో చెప్పబోతుండగా ఆయన జోక్యం చేసుకుని, లక్షల మంది ప్రాణాలతో జూదమాడుతున్నారని, ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. చర్చను అర్ధాంతరంగా ముగించేశారు. అధ్యక్షుడి కార్యాలయానికి వచ్చి విలేకరుల సమక్షంలోనే ఇలా ఎలా మాట్లాడతారని వాన్స్ మండిపడ్డారు. తమనుంచి అందుకున్న సాయానికి ఒక్కసారైనా థాంక్స్ చెప్పారా? అని నిలదీశారు.

### పుతిన్‌ను ఉగ్రవాదితో పోల్చిన జెలెన్ స్కీ

రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఓ ఉగ్రవాదిగా జెలెన్ స్కీ అభివర్ణించారు. అలాంటి హంతకుని'తో, నియంతతో ఉక్రెయిన్‌గానీ, ప్రపంచంగానీ ఏమాత్రం రాజీపడాల్సిన అవసరం లేదన్నారు. యుద్ధాన్ని ప్రారంభించిందే ఆయన అని, నిజానికి యుద్ధంలోనూ కొన్ని నియమాలు ఉంటాయని చెప్పారు. దానికి ట్రంప్ అడ్డుపడ్డారు. శాంతి ఒప్పందం కుదరాలంటే కొన్నింట్లో రాజీపడక తప్పదని చెప్పారు. చర్చలు రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే శ్వేతసౌధం నుంచి జెలెన్ స్కీ బయటకు వచ్చేశారు. వీరి విందూ రద్దయింది. ముందు అనుకున్న ప్రకారమైతే ఇద్దరూ సంతకాలు చేసి, సంయుక్తంగా విలేకరుల సమావేశంలో మాట్లాడాల్సి ఉంది. శాంతియుత దౌత్య చర్చలకు వేదికగా నిలిచే ఓవల్ కార్యాలయంలో చోటుచేసుకున్న పరిణామాలు ఉలికిపాటు కలిగించాయి. ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరా కొనసాగుతుందని, అయితే తాము ఎక్కువ ఆయుధాలు ఇవ్వడంకంటే యుద్ధాన్ని ముగించి ఇతర అంశాలపై దృష్టి పెట్టడానికే చూస్తున్నామని భేటీ మొదట్లో ట్రంప్ చెప్పారు. తర్వాత మాటామాటా పెరిగింది.

### జెలెన్ స్కీని నియంత అనలేదే..

జెలెన్ స్కీ ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని తాను అనలేదంటూ ట్రంప్ మాట మార్చేశారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ గురువారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జెలెనీ స్కీపై గతంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఓ విలేకరి గుర్తు చేశారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నేను అలా అన్నానంటే నమ్మలేకపోతున్నాను. జెలెన్ స్కీతో నాకు మంచి సంబంధాలున్నాయి' అని పేర్కొన్నారు.

# ఎన్నికల రేసులో ఉంటా

## కెనడా మంత్రి అనితా ఆనంద్

కెనడాలో ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేస్తానని గత నెలలో ప్రకటించారు. ఈక్రమంలో తదుపరి ప్రధాని ఎన్నిక ఆసక్తిగా మారింది. అయితే, కొన్ని రోజుల ముందు పోటీనుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించిన రవాణా మంత్రి, భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ తాజాగా మరో ప్రకటన చేశారు. తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'అమెరికా చట్టవిరుద్ధమైన సుంకాల బెదిరింపుల నేపథ్యంలో కెనడా అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మన దేశ భవిష్యత్తుకు సంబంధించి ఇది చాలా క్లిష్టమైన సమయం. ఇలాంటి సమయంలో నేను దూరంగా ఉండలేను. ప్రజలకు నా సేవలు అందించడానికి, తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా' అని ఆమె రాసుకొచ్చారు. ట్రూడో రాజీనామా ప్రకటన అనంతరం ప్రధాని రేసులో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అందులో అనితా ఆనంద్ పేరు కూడా ఉంది. అయితే, కొన్నాళ్లక్రితం ప్రధాని రేసునుంచి తాను తప్పుకొంటున్నట్టు ఆమె ప్రకటించారు. ఓక్విల్లే పార్లమెంట్ ఎంపీగా మరలా ఎన్నికవ్వాలని కోరుకోవట్లేదన్నారు. ఈక్రమంలోనే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్టు తాజాగా వెల్లడించారు.

తమిళ్, పంజాబీ మూలాలున్న అనితా 2019లో ఓక్విల్లేనుంచి ఎంపీగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. 2019నుంచి 2021 వరకు ప్రజా సేవల మంత్రిగా పనిచేశారు. తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగానూ వ్యవహరించారు. ఇటీవల మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబ్‌కు చెందినవారు.

ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. దీంతో ఆయన స్థానంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నమైంది. ఈక్రమంలో తదుపరి ప్రధాని రేసులో లిబరల్ పార్టీ నేతలు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీ బ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీ క్లార్క్‌తోపాటు భారత సంతతి ఎంపీలు అనిత ఆనంద్, జార్జ్ చాహల్ పేర్లు వినిపిస్తున్నాయి.

# భారత్‌లో మూతపడిన ట్రాన్స్‌జెండర్ క్లినిక్కులు

## యుఎస్ ఎయిడ్ నిలిపివేత ప్రభావం

అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించే యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్‌పై పడినట్టు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూఎస్ ఎయిడ్ నుంచి భారత్‌కు అందుతున్న సాయం నిలిచిపోవడంతో దేశంలో ట్రాన్స్‌జెండర్ల కోసం ఏర్పాటు చేసిన మూడు క్లినిక్‌లు మూతపడినట్లుగా వార్తలువస్తున్నాయి. దీనివల్ల దాదాపు 5 వేలమందికి వైద్యసేవలు అందట్లేదని నివేదికలు పేర్కొంటున్నాయి.



భారత్‌లోని హైదరాబాద్, కళ్యాణ్, పుణె ప్రాంతాల్లో ఈక్లినిక్‌లు ఏర్పాటు చేశారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2021లో హైదరాబాద్‌లో మొదట ఈ ఆస్పత్రిని ప్రారంభించినట్టు సమాచారం. ఈ క్లినిక్‌ద్వారా ట్రాన్స్‌జెండర్లకు హార్మోన్ థెరపీపై అవగాహన, మందులు, మానసిక ఆరోగ్యంతోపాటు హెచ్ఐవీ, ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధులపై కౌన్సెలింగ్, సాధారణ వైద్య సంరక్షణ, న్యాయసహాయంతో సహా పలు సేవలను అందించినట్టు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సేవలు అందించడానికి ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.30 లక్షల వరకు అవుతుందని తెలిపాయి.

ప్రస్తుతం యూఎస్ ఎయిడ్ నిధులుఅందకపోవడంతో సేవలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. భారత్‌లోని మూడు ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూసివేసినట్టు వస్తున్న వార్తలపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, రిపబ్లికన్ సెనెటర్ జాన్ కెన్నెడీ స్పందిస్తూ.. అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నులవల్ల ఏదేశాలు బాగుపడుతున్నాయో..ఎవరికి నిధులువెళ్తున్నాయో ఇప్పటికైనా అర్థమైందా? అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభివృద్ధికి, భద్రతకూ నిధులు సమకూర్చడానికి అమెరికా యూఎస్ ఎయిడ్‌ను నెలకొల్పింది. ఈ సంస్థ ప్రపంచదేశాలకు వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. కాగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వంచేసే వృథాఖర్చులను తగ్గించడానికి ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్ సంస్థను రూపొందించారు. యూఎస్ ఎయిడ్ ద్వారా వృథాఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థఅని మస్క్ ఆరోపించడంతో..ఆయన సూచనల మేరకు తొలుత కొంత కాలంపాటు యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఆ సంస్థలోని వేలమంది ఉద్యోగులను తొలగించి.. దానిని మూసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇన్నాళ్లూ యూఎస్ ఎయిడ్‌పై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో పాతికేళ్లనాటి ఓటమికి

# భారత్ ప్రతీకారం తీర్చుకునేనా?

- న్యూజిలాండ్‌తో నేడు గ్రూప్-ఏ చివరి లీగ్ మ్యాచ్
- గ్రూప్‌లో అగ్రస్థానం కోసం హెూరాహెూరీ



దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం భారత్-న్యూజిలాండ్ మధ్య చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ ట్రోఫీని టీమ్ ఇండియా కైవసం చేసుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే రెండు జట్లూ సెమీస్‌కు చేరినప్పటికీ.. గ్రూప్-ఏలో అగ్రస్థానం ఎవరనేది తేలాలంటే ఈ పోరూ కీలకమే. గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానం సాధించాలంటే కివీస్‌ను భారత్ ఓడించాలి. అంతేకాకుండా పాతికేళ్ల నాటి ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇదొక చక్కటి అవకాశం.

### నాడు ఫైనల్లో ... నేడు గ్రూప్ స్టేజీలో..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్, భారత్ జట్లు సుమారు 25 ఏళ్ల తర్వాత ఒక దాంతో మరోటి పోటీ పడనున్నాయి. చివరిగా ఈ రెండు జట్లు కెన్యా వేదికగా జరిగిన 2000 ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్లో పోటీ పడ్డాయి. అప్పుడు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. తర్వాత ఛేదన ప్రారంభించిన న్యూజిలాండ్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే 49.4 ఓవర్లలో 265 పరుగులు చేసి, నాలుగు వికెట్ల తేడాతో ట్రోఫీని కైవసం చేసుకుంది. తిరిగి ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ రెండు జట్లు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో దుబాయ్ వేదికగా గ్రూప్ స్టేజీలో పోటీ పడనున్నాయి.

### ముఖాముఖిలో భారత్ ఆధిక్యం

టీమిండియా, న్యూజిలాండ్ ఇప్పటి వరకు 118 మ్యాచుల్లో.. ముఖాముఖి తలపడ్డాయి. వీటిలో 60 మ్యాచుల్లో భారత్ విజయం సాధిస్తే... 50 మ్యాచుల్లో న్యూజిలాండ్ గెలిచింది. 7 మ్యాచుల్లో ఫలితం తేలలేదు. ఒక మ్యాచ్ మాత్రం టైగా ముగిసింది. స్వదేశంలో టీమిండియా 31 మ్యాచుల్లో, న్యూజిలాండ్ 26 మ్యాచుల్లో విజయం సాధించాయి. అదే న్యూజిలాండ్ గడ్డపై 14 మ్యాచుల్లో ఇండియా, 8 మ్యాచుల్లో కివీస్ గెలిచింది. తటస్థ వేదికల మీద జరిగిన మ్యాచుల్లో 15 భారత్ సొంతం చేసుకుంటే 16 మ్యాచుల్లో న్యూజిలాండ్ గెలిచింది.

### వరల్డ్‌కప్ మ్యాచుల్లో సమ ఉజ్జీలుగా..

టీమ్ ఇండియా,న్యూజిలాండ్ ఇప్పటి వరకు జరిగిన ఐసీసీ వరల్డ్‌కప్ మ్యాచుల్లో 11సార్లు తలపడ్డాయి. ఇందులో చెరో 5 మ్యాచులు గెలిచి సమ ఉజ్జీలుగా ఉన్నాయి. ఒక మ్యాచ్‌లో మాత్రం ఫలితం తేలలేదు. న్యూజిలాండ్‌పై భారత్ అత్యధికంగా 397 పరుగులు బాదింది. న్యూజిలాండ్ అత్యధికంగా 327 రన్స్ చేసింది. ఇక టీమ్ ఇండియా అత్యల్ప స్కోరు 150 కాగా...న్యూజిలాండ్ అత్యల్ప స్కోరు146 పరుగులు.

### బ్యాటర్లపై భరోసా

కొంతకాలంగా నిలకడ లేమితో ఇబ్బంది పడుతూ వస్తున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. రోహిత్ విశ్వరూపం చూపించనప్పటికీ.. దూకుడు మాత్రం కొనసాగించాడు. ఇక సెంచరీ హీరో విరాట్ కోహ్లి మాత్రం తనకు అచ్చొచ్చిన పాకిస్థాన్‌పై చెలరేగిపోయాడు. మ్యాచ్ విన్నింగ్ సెంచరీతో తిరిగి తన ఫామ్ అందుకున్నాడు. చివరి వరకూ క్రీజులో పాతుకుపోయి టీమిండియాకు చిరకాల ప్రత్యర్థిపై విజయం అందించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రతి మ్యాచూ కీలకమే కాబట్టి... విరాట్ చేయాల్సిందల్లా ఆ లయను కొనసాగించడమే. ఇటీవల తన అద్భుత ప్రదర్శనతో యువకెరటం శుభ్‌మన్ గిల్ దూసుకుపోతున్నాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో పాక్ ఆటగాడు బాబర్ ఆజమ్‌ను దాటి 796 పాయింట్లతో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో సెంచరీ సాధించి, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీకి చేరువగావచ్చి 46పరుగుల వద్ద ఔటయ్యాడు. మొత్తానికి గిల్ మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. అతడితోపాటు శ్రేయస్, కేఎల్ రాహుల్ కూడా మంచి టచ్‌లోనే ఉండటం భారత్‌కు కలిసొచ్చే అంశమే. లోతైన బ్యాటింగ్ లైనప్ ఉండటం అదనపు బలం. ఏడోవికెట్ వరకు బ్యాటింగ్‌వనరులుండటంతో భారత శిబిరం పెద్దగా ఆందోళన పడాల్సిన అవసరం లేదు.

### బలహీనంగా పేస్ బౌలింగ్

న్యూజిలాండ్‌తో పోల్చుకుంటే మన పేస్ దళం కాస్త బలహీనంగానే ఉందనిచెప్పాలి. గాయం తర్వాత పునరాగమనం చేసిన షమీ బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. కానీ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మాత్రం షమీ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ముఖ్యంగా మొదటి ఓవర్‌లో అయిదు వైడ్లు వేసి, ఓ చెత్త రికార్డు సొంతం చేసుకున్నాడు. ఆ ఓవర్లో ఏకంగా 11 బంతులేశాడు. తర్వాత మోకాలి గాయంతో కొద్దిసేపు మైదానాన్ని వీడి,భారత శిబిరంలో గుబులు రేపాడు. న్యూజిలాండ్‌తో పోరుకు సీనియర్ పేసర్ మహ్మద్ షమీ దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తొడ కండరాలు పట్టేసిన సమస్యతో ఆయన బాధపడుతున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దీంతో అతడికి విశ్రాంతి ఇచ్చి యువ పేసర్ అర్షదీప్ సింగ్‌కు అవకాశం ఇస్తారని సమాచారం. ఆ తర్వాత కీలకమైన సెమీస్, ఫైనల్ మ్యాచుల నేపథ్యంలో షమీ విషయంలో రిస్క్ తీసుకోకూడదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ప్రాక్టీస్ సెషన్లో అర్షదీప్ 13 ఓవర్లపాటు బౌలింగ్ చేయగా.. షమీ ఆరేడు ఓవర్లే వేశాడు. అదికూడా తక్కువ రనప్‌తోనే బౌలింగ్ చేశాడు. అయితే, షమీని న్యూజిలాండ్ మ్యాచ్‌కు దూరంగా ఉంచుతారా..లేదా అనే దానిపై మేనేజ్‌మెంట్ నుంచి స్పష్టత రాలేదు. హర్షిత్ రాణా తన బౌలింగ్‌లో వైవిధ్యాన్ని కొనసాగించాలి. కేవలం స్పిన్నర్లపైనే ఆధారపడితే న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. కివీస్ బ్యాటర్లు విల్‌యంగ్, టామ్ లేథమ్, రచిన్ రవీంద్ర మంచి ఫామ్‌లో ఉన్నారు. మైకేల్ బ్రేస్వెల్, విలియం ఓ రూర్క్, కైల్ జెమీసన్, మ్యాట్ హెన్రీల రూపంలో న్యూజిలాండ్‌కు చక్కటి బౌలింగ్ వనరులున్నాయి.

### ఫీల్డింగ్ మెరుగుపడాలి

భారత్ ఫీల్డింగ్ విషయంలోనూ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో రోహిత్, హార్దిక్ పాండ్యాలు జారవిడిచిన క్యాచ్‌లు మ్యాచ్ స్వరూపాన్నే మార్చివేశాయి. వీరు క్యాచ్‌లు నేలపాలు చేయడం వల్ల ఆరో వికెట్‌కు జకేర్ అలీ, తౌహిద్ హృదోయ్ 154 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి రికార్డు సృష్టించారు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో 44 పరుగుల వద్ద పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ క్యాచ్‌ను హర్షిత్ రాణా నేలపాలు చేశాడు. కానీ తర్వాతి ఓవర్లోనే రిజ్వాన్ (46) ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేశాడు. ఇదే ఓవర్ లో 57 పరుగుల వద్ద సౌద్ షకీల్ ఇచ్చిన క్యాచ్‌ను కుల్‌దీప్ యాదవ్ ఒడిసి పట్టుకోలేకపోయాడు. తర్వాత హార్దిక్ పాండ్యా బౌలింగ్లో సౌద్ సకీల్ (62) అక్షర్ పటేలు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇలా అదృష్టవశాత్తు వెంట వెంటనే వికెట్లు పడటంతో పెద్దగా నష్టం కలగలేదు. లేకపోతే పాకిస్థాన్ మరిన్ని పరుగులు సాధించి ఉండేది. క్యాచెస్ విన్ మ్యాచెస్ అనేది క్రికెట్ మౌలిక సూత్రాల్లో ఒకటి. కాబట్టి న్యూజిలాండ్‌తో మ్యాచ్ విషయంలో ఫీల్డింగ్‌లో ఇలాంటి పొరపాట్లు జరగకుండా టీమ్ ఇండియా చూసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే భారత్ తన మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడుతుండటం సానుకూల అంశమైనప్పటికీ ప్రత్యర్థి న్యూజిలాండ్‌ను అంత తక్కువగా అంచనా వేయడానికి లేదు.

## సెమీస్‌కు దక్షిణాఫ్రికా.. ఇంగ్లండ్‌పై అలవోకగా గెలుపు



కరాచీ: ఒక్క విజయం కూడా లేకుండానే ఇంగ్లండ్ జట్టుఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించింది. చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి గౌరవప్రదంగా ఛాంపియన్స్ ట్రోఫీకి వీడ్కోలు పలుకుదామనుకున్న ఇంగ్లండ్‌కు దక్షిణాఫ్రికా షాకిచ్చింది. అన్ని విభాగాల్లోనూ రాణించి ఇంగ్లండ్‌పై సునాయాసంగా విజయం సాధించింది. కరాచీలో శనివారం జరిగిన గ్రూప్-బీ చివరిలీగ్ మ్యాచ్‌లో తొలుత స్వల్ప స్కోరుకే ఇంగ్లండ్‌ను కట్టడి చేసిన దక్షిణాఫ్రికా తరువాత 29.1 ఓవర్ల లోనే టార్గెట్‌ను ఛేదించి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు బెంబేలెత్తించారు. 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌట్‌చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్ మార్కో యాన్సెన్ విజృంభించడంతో ఇంగ్లండ్ టాపార్డర్ తడబడింది. దక్షిణాఫ్రికా బౌలర్ల దెబ్బకు 130 పరుగుల్లోపే కీలకమైన ఏడు వికెట్లను కోల్పోయిన ఇంగ్లాండ్‌ను కెప్టెన్ జోస్‌బట్లర్(21), జోఫ్రా ఆర్చర్(25) కాపాడేందుకు ప్రయత్నించారు. ఎనిమిదో వికెట్‌కు 47 పరుగులు జోడించారు.

### తొలి ఓవర్లోనే వికెట్..

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కాస్త దూకుడుగానే ప్రారంభమైంది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (8) రెండు బౌండరీలు కొట్టి ఊపు మీద కనిపించాడు. కానీ, యాన్సెన్ వేసిన తొలి ఓవర్ చివరి బంతికి ఔటై పెవిలియన్ చేరాడు. ఆసీస్‌పై సెంచరీ కొట్టిన బెన్ డకెట్ (24) ఈసారి కూడా మెరుగ్గా తన ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టాడు. కానీ, యాన్సెన్ బౌలింగ్‌లో అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చాడు. జేమీ స్మిత్(0) పరుగులేమీ చేయలేదు. జో రూట్ (37), హ్యారీ బ్రూక్(19) కలిసి నాలుగో వికెట్‌కు 62పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ, దక్షిణాఫ్రికా బౌలర్లు స్వల్పవ్యవధిలో విజృంభించి వికెట్లుతీశారు. రూట్, బ్రూక్‌తోపాటు లియామ్ లివింగ్ స్టోన్ (9), ఓవర్టన్ (11) వెంటవెంటనే ఔటయ్యారు. ఆ తర్వాత బట్లర్,ఆర్చర్‌కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకొని పరుగులు రాబట్టారు. కానీ ఎంగిడి, ముల్డర్ వారిద్దరిని ఔట్ చేశారు.

దక్షిణాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్, ముల్డర్ మూడేసి వికెట్లు తీశారు. కేశవ్ మహారాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి, రబాడా ఒక్కో వికెట్ పడగొట్టారు.

### ఆడుతూ..పాడుతూ..

అనంతరం దక్షిణాఫ్రికా ఆడుతూ పాడుతూ లక్ష్యాన్ని ఛేదించింది. రస్సీ వాన్‌డెర్ రస్సెన్ (72 నాటౌట్), హెన్రిచ్ క్లాసెన్ (64) రాణించడంతో మూడు వికెట్లు కోల్పోయి 29.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. రికెల్టన్ (27) కూడా రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు పడగొట్టగా, రషీద్ ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్‌లో గెలిచిన దక్షిణాఫ్రికా సెమీస్‌లోకి దూసుకెళ్లింది. గ్రూప్-బి నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకోగా ఇంగ్లండ్, అఫ్గాన్ ఇంటి దారి పట్టాయి.


## ఆ నిబంధనలతో స్పిన్నర్లకు ఇబ్బందే: అశ్విన్

వన్డేల్లో ఐసీసీ తీసుకొచ్చిన నిబంధనలతో స్పిన్నర్లకు ముప్పు వాటిల్లిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇప్పటికైనా ఆరూల్స్‌ను తీసేయాలని.. లేకపోతే వన్డేల మనుగడ ప్రమాదంలో పడుతుందని అశ్విన్ ఆందోళన వ్యక్తం చేశాడు. 2013-14 సీజన్ వరకు వన్డేల్లో కేవలం ఒక్క బంతితోనే ఇన్నింగ్స్ మొత్తం ఆడించారు. తరువాత ఒక ఇన్నింగ్స్‌లో రెండు బంతులు వాడే విధానత తీసుకొచ్చారు. ఎప్పుడైతే రెండు బంతులు వాడటంతో పాటు, సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లను అనుమతించారో.. అప్పటి నుంచి స్పిన్నర్ల ఆధిపత్యానికి ముప్పువాటిల్లింది. మరీ ముఖ్యంగా భారత స్పిన్ ఆధిపత్యాన్ని నాశనం చేసేందుకే ఇలాంటి రూల్స్ తెచ్చినట్లు అనిపిస్తోందనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఆటపైనా తీవ్ర ప్రభావం పడింది. రివర్స్ స్వింగ్ కనుమరుగవుతోంది. ఇక ఫింగర్ స్పిన్నర్ల ప్రభావం కూడా తగ్గిపోతోందని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

### 2027 వన్డే ప్రపంచకప్ నిర్వహణ కఠిన సవాలే

దక్షిణాఫ్రికా వేదికగా 2027 వన్డే ప్రపంచ కప్ జరగనుంది. అయితే, దీనిని నిర్వహించడంఐసీసీకి కఠినసవాళ్లతో కూడుకున్నదే. వన్డే ఫార్మాట్‌కు ఇప్పుడు అసలు చోటు ఉందా అనిపిస్తోంది. కానీ, అఫ్గానిస్థాన్-ఇంగ్లండ్ మ్యాచ్ ముందు వరకు ఛాంపియన్స్ ట్రోఫీ పైన పెద్దగా ఆసక్తి లేకుండా పోయింది. కానీ, ఆమ్యాచ్‌లో అఫ్గాన్ అద్భుతంగా పోరాడి విజయం సాధించి పోరును రసవత్తరంగా మార్చింది. మున్ముందు ఈ ఫార్మాట్‌కు భవిష్యత్తు ఉండాలంటే కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అశ్విన్ తెలిపాడు.





# ..అందుకే చెప్పలేదు

మానసిక ఆరోగ్యంపై తరచూ అవగాహన కల్పించే బాలీవుడ్ నటి దీపికా పదుకొణె.. కెరీర్‌లో దూసుకెళ్తున్న సమయంలో కుంగుబాటుకు గురై ఇబ్బంది పడ్డారట. తాజాగా ఓ మ్యాగజైన్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆమె.. ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నారు. ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో ఆవేదనకు గురయ్యాను. ఆ సమయంలో కుటుంబసభ్యులు అండగా నిలిచారని వివరించారు.

"2014.. కెరీర్ పరంగా మంచిస్థాయిలో ఉన్నా. నచ్చిన సినిమాలు చేస్తూ.. నచ్చినట్టు జీవితాన్ని కొనసాగిస్తూ హ్యాపీగా ఉన్నా. కానీ, ఓసారి తీవ్ర అలసటకు గురయ్యా. కళ్లు తిరిగిపడిపోయా. అవసరమైన స్కానింగులు చేయించా. నా పరిస్థితి సాధారణంగా లేదని కొన్ని వారాలకు అర్థమైంది. ఏదో అయిపోతున్నట్టు భయపడేదాన్ని. అనవసరమైన వాటికీ విపరీతంగా ఏడ్చేసేదాన్ని. నేను నాలా ఉండలేకపోయా. నన్ను చూడటానికి ఓసారి అమ్మ ముంబయి వచ్చి.. థెరపిస్టును కలవమని సూచించింది. అక్కడికి వెళ్లాక నేను మానసిక కుంగుబాటుకు లోనైనట్లు తెలిసింది" అన్నారు దీపిక.

ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకపోవడంపై మాట్లాడుతూ.. "ఆ సమయంలో నా పరిస్థితిని ఎవరికీ చెప్పాలనుకోలేదు. రహస్యంగా ఉంచాలనుకున్నా. అందుకే సీక్రెట్‌గా థెరపీ తీసుకున్నా. దానినుంచి కోలుకుంటున్న సమయంలో మానసిక ఆరోగ్యం గురించి అందరికీ అర్థమయ్యేలా చెప్పాలనుకున్నా. నాకు ఎదురైన సమస్యను అందరితోను పంచుకున్నా" అన్నారు. ఈ క్రమంలోనే ఆమె 'లివ్ లాఫ్ లవ్' పేరుతో ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఇది మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పని చేస్తుంటుంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ', 'సింగం అగైన్' తర్వాత ఆమె కొత్త ప్రాజెక్టులు ప్రకటించలేదు. దువా (దీపికా పదుకొణె కుమార్తె) జన్మించిన తర్వాత ఆమె ఇటీవల పలు ఫ్యాషన్ షోస్‌లో పాల్గొన్నారు.

## బ్లో అప్

సో క్యూట్.. రష్మిక



# రామాయణ్‌కు ఆస్కార్ ఖాయం

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. 'రామాయణ'గా ఇది రానుంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. హాలీవుడ్ చిత్రం 'ఓపెన్ హైమర్'కు వచ్చినంత గుర్తింపు ఈ చిత్రానికి రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు రామాయణం గొప్పతనం తెలియాలనే లక్ష్యంతోనే దీన్ని తెరకెక్కిస్తున్నట్టు చెప్పారు.

'రామాయణ'కు ఆస్కార్ వస్తుందా? అనే ప్రశ్నకు నమిత్ స్పందిస్తూ.. "కచ్చితంగా వస్తుందనే నమ్మకం నాకుంది. ఇందులో విజువల్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే ఆస్కార్ సాధించగలదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. నిజం చెప్పాలంటే ఇది పూర్తిగా మనపైనే ఆధారపడి ఉంది. మనం సినిమాను ఏస్థాయిలో ప్రచారం చేస్తామనేది ముఖ్యం. ప్రచారం చేయడం పెద్ద బాధ్యత. ఇటీవల ఓ అగ్రహీరో రామాయణం కథను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఆ చిత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దాన్ని దృష్టిలో పెట్టుకొనే మేం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇది సున్నితమైన కథ. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా దీన్ని తెరకెక్కించాలి. ఈ అవకాశం మళ్లీ రాదు. అందుకే జాగ్రత్తగా రూపొందిస్తున్నాం" అని చెప్పారు.

రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి కనిపించనున్నారు. రావణాసురుడి పాత్రలో యశ్ నటించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్టు తెలుస్తోంది. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 2026కు, రెండోది 2027లో విడుదల కానుంది.

## 'కన్నప్ప' కొత్త టీజరొచ్చింది

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కన్నప్ప'. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్‌వంటి అగ్ర నటులు సినిమాలో కీలక పాత్రలు పోషించారు. మోహన్‌బాబు నిర్మాత. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా టీజర్ 2 విడుదల చేసింది. తిన్నడు పాత్రలో విష్ణు నటన ఆకట్టుకునేలా ఉంది. శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతీదేవిగా కాజల్ కనిపించారు. టీజర్ చివర్లో రుద్రగా ప్రభాస్ కనిపించి అలరించారు.





## మహిళల కోసం గొప్ప కథలు రాసేవారు లేరు

భిన్నమైన కథలు ఎంచుకుంటూ నటిగా కొనసాగుతున్నారు జ్యోతిక. తాజాగా 'డబ్బా కార్టెల్' అనే వెబ్ సిరీస్‌లో పలకరించారు. ఈ సిరీస్ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిక మాట్లాడుతూ దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. దక్షిణాది చిత్ర పరిశ్రమలో నటిగా కొనసాగాలంటే కష్టమని అన్నారు. "నేను 28 ఏళ్ల వయసులోనే ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాను. తర్వాత కూడా భిన్నమైన పాత్రలు చేస్తూ వరుస సినిమాల్లో నటిస్తున్నా. కానీ.. ఏ స్టార్ హీరో సరసన వర్క్ చేసే అవకాశం రాలేదు. కొత్త దర్శకులతో వర్క్ చేయడం చాలా పెద్ద సవాలు. ఆ రోజుల్లో కె బాలచందర్‌లాంటి అనుభవజ్ఞులైన దర్శకులు, పెద్ద నిర్మాతలు మహిళల కోసం సినిమాలు తీసేవారు. ఈ రోజుల్లో అలా ఎవరూ తీయడం లేదు. అగ్ర హీరోలతో సినిమాలు తీసేవారు మాత్రమే ఉన్నారు. మహిళా ప్రాధాన్య చిత్రాలు రావడం పూర్తిగా తగ్గిపోయింది. దానికి బడ్జెట్ ఒక కారణమైతే.. వయసు మరొకటి. మహిళల కోసం గొప్ప కథలు రాసేవారు తగ్గిపోయారు. దక్షిణాదిలో నటిగా కొనసాగడం కష్టం. ఎందుకంటే ఇక్కడ ఒంటరిగా పోరాటం చేయాల్సివస్తుంది" అని జ్యోతిక పేర్కొన్నారు.

1997లో 'డోలీ సజాకే రఖ్నా' సినిమాతో జ్యోతిక ఇండస్ట్రీలోకి వచ్చారు. 2003లో వచ్చిన ఠాగూర్ తెలుగు పరిశ్రమకు పరిచయమయ్యారు. 2006లో నటుడు సూర్యను వివాహం చేసుకున్నారు.. వీరిద్దరూ కలిసి ఏడు సినిమాల్లో నటించారు.

## గుడ్.. బ్యాడ్.. అగ్లీ

ఇటీవల 'పట్టుదల'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన అజిత్.. ఈ వేసవికి 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో మరోసారి వినోదం పంచనున్నారు. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్న సినిమా ఇది. త్రిష హీరోయిన్. శనివారం తెలుగు టీజర్‌ను చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది. అజిత్ ఫ్యాన్స్ ఆశించే అన్ని అంశాలు సినిమాలో ఉన్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఏప్రిల్ 10న సినిమా విడుదల కానుంది.

## నక్కిన.. నెక్ట్స్ ప్రాజెక్టు?

టాలీవుడ్‌లో ఉన్నటువంటి సక్సెస్ ఫుల్ డైరెక్టర్ల లో వరుస హిట్స్ అందుకుంటున్న దర్శకుడు నక్కిన త్రినాథరావు. తనసినిమాలు ఒకదాని తర్వాత ఒకటి మంచి హిట్‌గా నిలుస్తున్నాయి. తన నుంచి లేటెస్ట్ గా వచ్చిన "మజాకా"చిత్రం కొంచెం మిక్స్‌డ్ రెస్పాన్స్‌ని అందుకుంది. యంగ్ హీరో సందీప్ కిషన్‌తో చేసిన ఈసినిమా థియేటర్స్‌లో రన్ అవుతుండగా.. అప్పుడే మజాకా దర్శకుడు తన తరువాతి సినిమాను ఆల్రెడీ స్టార్ట్ చేసేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు తెరకెక్కించిన "నువ్విలా" సినిమా ఫేమ్ యంగ్ హీరో హవీష్ కోనేరుతో ఇపుడు సినిమా చేస్తున్నట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. అలాగే ఈ సినిమా ముహూర్త కార్యక్రమాలు కూడా జరుగగా షూటింగ్ కూడా రెండు రోజుల్లోనే మొదలు కానుందట. ఇక ఈ చిత్రానికి సంబంధించి ఇతర తారాగణం, సాంకేతికవర్గం వివరాలు బయటకి రావాల్సి ఉంది.

## అఖండ-2 కోసం హిమాలయాలకు..

టాలీవుడ్ మాస్ చిత్రాల స్పెషలిస్ట్ బోయపాటి శ్రీను డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మకమైన సీక్వెల్ చిత్రం 'అఖండ 2 -తాండవం'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇటీవల జరిగిన 'మహా కుంభమేళా'లో 'అఖండ 2' చిత్రానికి సంబంధించి కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ మరోసారి పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పీక్స్‌లో నెలకొన్నాయి.

కాగా, ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి కొన్ని సెన్సేషనల్ సీన్స్ షూటింగ్ కోసం బోయపాటి శ్రీను హిమాలయ పర్వతాల్లో లొకేషన్ వేటలో ఉన్నాడు. హిమాలయాల్లో చోటు చేసుకునే కొన్ని సీన్స్ ఈ సినిమాకే హైలైట్‌గా ఉండబోతున్నాయని.. అందుకే హిమాలయాల్లోని అరుదైన ప్రదేశాల వేటలో బోయపాటి ఉన్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాలో మరోసారి అఘోరి పాత్రలో బాలయ్య తాండవం చేయడం ఖాయమని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతుంది.

ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో ట్యాలెంటెడ్ నటుడు ఆది పినిశెట్టి నటిస్తుండగా హీరోయిన్‌గా అందాల భామ సంయుక్త మీనన్ నటిస్తుంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు.

